మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...






Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 155 | సోమవారం 05-05-2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-


# సీజ్ చేసేయండి..

## అక్రమ నిర్మాణాలపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు


2 లో

జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై కీలక ఆదేశాలు జారీ చేసింది తెలంగాణ హైకోర్టు. కోర్టులో కేసులు పెండింగ్ లో ఉన్న అక్రమ కట్టడాలను కూడా తక్షణమే సీజ్ చేయాలంటూ ఆదేశించింది హైకోర్టు. షైక్ పేటలోని ఓయూ కాలనీలో అక్రమ నిర్మాణంపై దాఖలైన పిటిషన్ ను విచారించిన హైకోర్టు ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓయూ కాలనీలో రెండు ఫ్లోర్ల నిర్మానికి పర్మిషన్ తీసుకొని ఆరు ఫ్లోర్లు నిర్మిస్తున్నారని.. జీహెచ్ఎంసీ షోకాజ్ నోటీసులు జారీ చేసినా లెక్క చేయకుండా 6 ఫ్లోర్లు నిర్మించారంటూ పిటిషన్ దాఖలు చేశారు జిజ్జువరపు రమేష్.

# దక్షిణ తెలంగాణకు

## గత ప్రభుత్వం అన్యాయం చేసింది: మంత్రి ఉత్తమ్


2 లో

తెలంగాణలో యాసంగి పంట సేకరణకు సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ దేశంలో అత్యధిక వరి సాగు జరిగే రాష్ట్రంగా నిలిచిందని తెలిపారు. ఈ పంట సీజన్‌లో చివరి గింజ కొనుగోలు అయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలంటూ సూచించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పిన ఉత్తమ్, రాష్ట్రంలోని 84 శాతం మందికి సన్న బియ్యం అందించేందుకు ప్రభుత్వం ఏటా రూ. 14,000 కోట్ల మేర ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు.

# మావోయిస్టులతో చర్చలు ఉండవ్..

## కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు


2 లో

'ఆపరేషన్ కగార్' నిలిపివేసి మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రి బండిసంజయ్ స్పందించారు. ఆదివారం కరీంనగర్ లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మావోయిస్టులతో చర్చలకు ప్రసక్తే లేదన్నారు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నోళ్లతో చర్చలు ఉండవ్ అని తేల్చి చెప్పారు. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుకు చేవారు.

# కాంగ్రెస్ పార్టీలో గొడవలు చూస్తుంటే బాధ అనిపిస్తుంది

## - మంత్రి దామోదర రాజనర్సింహా


2 లో

- కాంగ్రెస్‌లో స్వేచ్ఛే బలం, అదే బలహీనత
- వర్గాలు, అసంతృప్తులు సహజం కానీ సమన్వయం కీలకం
- వైఎస్ఆర్ శిష్యులమన్న గర్వం, కులగణనపై విశ్వాసం


2 లో

# ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయాలి..

నక్సలిజం వ్యవస్థలో మార్పు కోసం ఏర్పడిందని, సిద్ధాంత పరమైందని, అంతే కానీ వారు దేశానికి శత్రువులు కాదని అన్నారు. టెర్రరిస్టులకు సిద్ధాంతం ఉండదని, అరాచకం సృష్టించడమే టెర్రరిజమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు .ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ, యుద్ధానికి కాలుదువ్వుతున్న పాకిస్థాన్ కు గుణపాఠం తప్పదు అనే అంశంపై తిరుపతి నగరంలోని బాలాజీ కాలనీలోని అంబేద్కర్ భవన్ లో ఆదివారం లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం అఖిలపక్షం పార్టీల సమావేశం జరిగింది.

# దేశ సరిహద్దుల్లో సైనికులను కాపాడటం నా బాధ్యత..

## రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు



భారత్ , పాకిస్తాన్ ల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన సంస్కృతి జాగరణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. మన సైనికులు దేశ భౌతిక స్వరూపాన్ని రక్షిస్తున్నారు.. మన రుషులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారని అన్నారు. సైనికులు యుద్ధ భూమిలో పోరాటం చేస్తుంటే.. సాధువులు జీవనభూమిలో పోరాడుతున్నారని తెలిపారు. దేశ రక్షణశాఖ మంత్రిగా సరిహద్దుల్లో ఉన్న సైనికుల ప్రాణాలు కావడం తన బాధ్యత అని అన్నారు. మరోవైపు.. దేశంపై దాడికి యత్నించే వారికి తగిన గుణపాఠం చెప్పడం కూడా తన బాధ్యతే అని వెల్లడించారు. ప్రధాని మోడీ నీతి, పట్టుదల అందరికీ తెలుసు. ఇక పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోడీ వరుసగా భేటీ అవుతున్నారు. నిన్న నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠితో చర్చలు జరిపారు. ఇవాళ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీతి సింగ్‌తో తాజా పరిస్థితిపై చర్చించారు. ఈ భేటీలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం పాల్గొన్నారు.

# బందీగా ఉండాలని ఎవరూ కోరుకోరు..

## జగ్గారెడ్డి


2 లో

తెలంగాణ కాంగ్రెస్ కీలక నేత, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ ని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ప్రజలకు స్వేచ్ఛగా ఉండాలనే కాంగ్రెస్ ఉండాలని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్‌ని అధికారంలోకి తెచ్చుకుని బందీగా ఉండాలని ఎవరూ కోరుకోరు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని చెప్పారు.

# స్టూడెంట్ల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం..

- డిగ్రీ స్టూడెంట్లతో ఆడుకుంటున్నారు
- ఇప్పటికీ ఎగ్జామ్స్ నిర్వహించలేదు
- హరీష్ రావు ట్వీట్


2 లో

కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బడా కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లిస్తారు కానీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వారా అని ప్రశ్నించారు. విద్యార్థుల చదువును, వారి జీవితాలను కాంగ్రెస్ సర్కార్ ప్రశ్నార్థకం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిగ్రీకాలేజీలకు ఫిజు బకాయిలు చెల్లించకపోవడంతో ఆరు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన పథకాన్ని ఎలాంటి మార్పు లేకుండా కేసీఆర్ అమలు చేసి గొప్ప మనసు చాటుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ హాయంలో కరోనా వంటి ఆర్థిక సంక్షోభ కాలం సహా, ఏనాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆపలేదని ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# అదే మన లక్ష్యం..

## అదొక్కటి సక్రమంగా చేస్తే చాలు..

### కలెక్టర్లకు మంత్రి పొంగులేటి టాస్క్


2 లో

తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి నాంది పలికిన భూభారతి చట్టాన్ని దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు రాష్ట్రంలోని జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ప్రజాకోణంలో తీసుకువచ్చిన ఈ భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు.. ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించడమే ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు.

# మైనింగ్ కేసులపై సమాధానం చెప్పాలిందే


## మాజీ మంత్రి అనిల్ డిమాండ్



నెల్లూరు జిల్లా లో అక్రమంగా మైనింగ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. అయితే ఆ కేసులపై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై అక్రమంగా కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనింగ్ మాఫియా అరాచకాలు పెరిగిపోయాయని వ్యాఖ్యానించారు. ఉపాధి లేక వందలమంది రోడ్డున పడ్డారని ఆరోపించారు. నెల్లూరు జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పాలని అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. 2 లో

## నేటి మాట

'మిమ్మల్ని బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరించండి, బలహీనపరిచే ప్రతి ఆలోచననూ తిరస్కరించండి "



- స్వామీ వివేకానంద

# ఆ పెద్ద మనిషి ఎలా మర్చిపోయాడో తెలియదు..

## కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు


2 లో

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతోంది. ఇందులో ఎక్కువ రోజులు ఆ ఎన్నికలు.. ఈ ఎన్నికలు అంటూ కోడ్‌లకే ఎక్కువ రోజులు పోయాయి. మిగిలిన కొన్ని రోజుల్లోనే తాము ప్రకటించిన అన్ని హామీలు అమలు చేసి రాష్ట్రంలోని ప్రతీ గడపకు అందించామని అన్నారు. తాజాగా తీసుకొచ్చిన సన్నబియ్యం పథకంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గతంలో ఇచ్చిన దొడ్డుబియ్యం ప్రజలకు అందలేదని.. ఎక్కువశాతం పక్కదారి పట్టాయని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో తొలి ట్రాన్స్-మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ



2 లో

ఆంధ్రప్రదేశ్‌లో భారతదేశపు తొలి ట్రాన్స్-మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని స్థాపించేందుకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా సంస్థలు ముంబయిలో జరిగిన వేవ్స్ సమ్మిట్-2025లో సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. మే 1 నుంచి 4 వరకు ముంబయిలో నిర్వహితమైన వేవ్స్ (వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్)-2025లో ఈ అవగాహన ఒప్పందం పై సంతకాలు జరిగాయని మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో తొలి ట్రాన్స్-మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ

ఆంధ్రప్రదేశ్‌లో భారతదేశపు తొలి ట్రాన్స్-మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని స్థాపించేందుకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా సంస్థలు ముంబయిలో జరిగిన వేవ్స్ సమ్మిట్–2025లో సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. మే 1 నుంచి 4 వరకు ముంబయిలో నిర్వహితమైన వేవ్స్ (వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్)–2025లో ఈ అవగాహన ఒప్పందం పై సంతకాలు జరిగాయని మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు.

ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో థీమ్ పార్క్‌లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటవుతాయని, ఇవి పర్యాటకులను ఆకర్షిస్తాయని మంత్రి తెలిపారు. అలాగే, ఈ ప్రాజెక్ట్ ఉద్యోగ సృష్టి, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం, డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు.

మంత్రి దుర్గేశ్ వియత్నాంలో ఉన్న సమయంలో, పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు సాజన్ రాజ్ కురుప్, హాలీవుడ్ నుంచి డేవిడ్ ఉంగర్ (సీఈవో, ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్), విలియం ఫైఫర్ (మేనేజింగ్ డైరెక్టర్, గ్లోబల్‌గేట్), నికోలస్ గ్రానాటినో (ఛైర్మన్, నోవాక్వార్క్) ఈ ఎంఓయుపై సంతకాలు చేశారు. ఇటీవల క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా ప్రతినిధులు వెలగపూడి సచివాలయంలో మంత్రితో చర్చలు జరిపి, ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ, క్రియేటివ్‌ల్యాండ్ ప్రాజెక్ట్ పర్యాటక రంగాన్ని ఆవిష్కరణలతో ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ వినోద సౌకర్యాలు, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం కలిసి స్థానిక ఆర్థిక వ్యవస్థను, ఉపాధి అవకాశాలను పెంచి, ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ సృజనాత్మక వేదికగా నిలుపుతుందని వివరించారు. ఈ ప్రాజెక్ట్ సమగ్ర వృద్ధికి ఒక బ్లూప్రింట్‌గా ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్టూడెంట్ల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం..

**మొదటి పేజీ తరువాయి**

## హరీష్ రావు ఫైర్..

'బడా కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు చెల్లిస్తారు కానీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించరా?. కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి, విద్యార్థుల పాలిట శాపంగా మారింది. వారి చదువును, జీవితాలను ప్రశ్నార్థకం చేస్తున్నది. డిగ్రీ కళాశాలలకు దాదాపు రూ. 800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో 6 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఆగమ్యగోచడంలో పడింది. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి రావడం ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనం. సకాలంలో పరీక్ష నిర్వహించకపోవడంతో పీజీసెట్, లా సెట్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారు. ఏప్రిల్ నెలలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ నిర్వహించకపోవడం ప్రభుత్వ చేతగాని తనమే. మరోవైపు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు డిగ్రీ పరీక్షలు నిర్వహించకుండా నిరసనలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నది.

ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. కళాశాల యాజమాన్యాలు అప్పులు తెచ్చి బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న పరిస్థితి. అద్దెలు, అప్పులు పెరిగిపోవడంతో ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లను నిలిపివేయగా, కొన్నిచోట్ల కళాశాలలకు తాళం వేసి ఇప్పటికే సెలవులు ప్రకటించారు. ఇంత జరుగుతుంటే తమకేమీ పట్టనట్లు సీఎం, మంత్రులు వ్యవహరిస్తుండడం సిగ్గుచేటు. విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దివంగత సీఎం వైఎస్ ప్రారంభించిన పథకాన్ని ఎలాంటి మార్పు లేకుండా కేసీఆర్‌అ మలు చేశారు. గొప్ప మనసు చాటుకున్నారు. కరోనా వంటి ఆర్థిక సంక్షోభ కాలం సహా, ఏనాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆపలేదు.


ప్రతి ఏటా సగటున రెండు వేల కోట్లు, తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో మొత్తం రూ.19 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 17 నెలల్లో 17 పైసలు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద విడుదల చేయలేదు. ఈ ప్రభుత్వ ప్రాధాన్యాల్లో విద్య అనేది మిథ్య అని స్పష్టమవుతున్నది. యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి 5 లక్షల విద్య భరోసా కార్డు ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో పెట్టారు. దానికి అతి గతి లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఇంకా మెరుగైన రీతిలో కొనసాగిస్తామని మేనిఫెస్టోలో చెప్పి, పథకాన్ని మరుగునపడేలా చేశారు. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని మొన్న నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు గాలి మాటలే అయ్యాయి. రెండు నెలల్లో మొత్తం బకాయిలు క్లియర్ చేస్తామని, కళాశాల యాజమాన్యాలకు ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క ఇచ్చిన హామీ నీటి మూటలే అయ్యాయి. మాటమీద నిలబడేది లేదు, ఇచ్చిన హామీలు నెరవేర్చేది లేదు. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరిదీ అదే దారి. 'విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఈ రేవంత్ అన్న బాధ్యత' అంటూ స్పీచులు దంచే సీఎం.. ఈ నిర్లక్ష్యానికి ఎవరు బాధ్యులు?.

విద్యార్థుల పరీక్ష ఫీజులు కూడా చెల్లించని దారుణమైన స్థితిలో మీ ప్రభుత్వం ఉందా?. మీ 17 నెలల పాలనలో సంక్షేమ హాస్టళ్లకు తాళాలు పడ్డాయి. డిగ్రీ కళాశాలలకు తాళాలు పడ్డాయి. మెడికల్ కాలేజీలకు తాళాలు పడ్డాయి. ఇక గురుకులాలది దీన గాథ ఏడాదిన్నర పాలనలో విద్యావ్యవస్థలో తెచ్చిన కాంగ్రెస్ మార్కు మార్పు ఇది. ఇప్పటికైనా కళ్ళు తెరిచి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, తక్షణం డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల జీవితాలు అంధకారం కాకుండా కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# ఆ పెద్ద మనిషి ఎలా మర్చిపోయాడో తెలియదు..

## కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతోంది.



ఇందులో ఎక్కువ రోజులు ఆ ఎన్నికలు.. ఈ ఎన్నికలు అంటూ కోడ్‌లకే ఎక్కువ రోజులు పోయాయి. మిగిలిన కొన్ని రోజుల్లోనే తాము ప్రకటించిన అన్ని హామీలు అమలు చేసి రాష్ట్రంలోని ప్రతీ గడపకు అందించామని అన్నారు. తాజాగా తీసుకొచ్చిన సన్నబియ్యం పథకంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గతంలో ఇచ్చిన దొడ్డుబియ్యం ప్రజలకు అందలేదని.. ఎక్కువశాతం పక్కదారి పట్టాయని అన్నారు.

తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్ అని ఓ పెద్ద మనిషి మాట్లాడుతున్నారు. అసలు తెలంగాణ వచ్చిందే కాంగ్రెస్ వల్ల అని అన్నారు. ఆ విషయాన్ని ఆ పెద్ద మనిషి ఎలా మర్చిపోయాడో తెలియట్లేదని కేసీఆర్‌పై పరోక్షంగా విమర్శలు చేశారు. ప్రజలు పదేళ్ల అధికారం ఇస్తే.. రాష్ట్రాన్ని నిలువునా దోచుకున్నారని తీవ్ర విమర్శలు చేశారు. పైగా కాంగ్రెస్‌పై నిందలు వేశారని మండిపడ్డారు. ఫామ్‌హౌస్‌లో పడుకొని రూ.లక్షల కోట్లు దోచుకున్నారు. 10 ఏళ్ల పాలనలో కాళేశ్వరం కట్టారు.. కూలిపోయిందని మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయాలి..

నక్సలిజం వ్యవస్థలో మార్పు కోసం ఏర్పడిందని, సిద్ధాంత పరమైందని, అంతే కానీ వారు దేశానికి శత్రువులు కాదని అన్నారు. టెర్రరిస్టులకు సిద్ధాంతం ఉండదని, అరాచకం సృష్టించడమే టెర్రరిజమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు .ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ, యుద్ధానికి కాలుదువ్వుతున్న పాకిస్థాన్ కు గుణపాఠం తప్పదు అనే అంశంపై తిరుపతి నగరంలోని బాలాజీ కాలనీలోని అంబేద్కర్ భవన్ లో ఆదివారం లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం అఖిలపక్షం పార్టీల సమావేశం జరిగింది.

టెర్రరిజాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలి...

టెర్రరిజాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని.. నక్సలిజం అంతంపై పెట్టిన దృష్టిలో పదో శాతం టెర్రరిజంపై పెట్టాలని నారాయణ అన్నారు. చనిపోయిన మృతులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నామన్నారు. ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయాలని, టెర్రరిజంపై వ్యతిరేకంగా ఉన్న వారిని ఐక్యం చేయాలని సూచించారు. టెర్రరిజం అంతంపై కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్న వారితో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. టెర్రరిజంపై పోరు పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. నీళ్లను ఆపడం తగదన్నారు. కత్తికి కత్తి, పన్నుకు పన్ను అనేది కరెక్ట్ కాదని సవాలపై పేలాలను ఏరుకోవడం మంచిది కాదని నారాయణ అభిప్రాయం వ్యక్తం చేశారు.

అమరావతి పనులను శుక్రవారం పునఃప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక హెూదా ఊసెత్తకుండా, రాజధాని అభివృద్ధికి ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేయకుండా, ఉత్తుత్తి హామీలు ప్రకటించి వెళ్లారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మండిపడ్డారు. తిరుపతిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పదేళ్ల కిందట రాజధాని నిర్మాణానికి వేసిన పునాది రాయిని మోదీ గుర్తు చేసుకోకపోవడం అన్యాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రత్యేక హెూదా, అవసరమైన నిధులు, అభివృద్ధి పనుల మంజూరుపై ప్రకటనలు చేయించడంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విఫలమయ్యారని విమర్శించారు.

రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి అప్పుగా తీసుకునే రూ.15,000 కోట్లలో 10 శాతానికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొంటుందని, మిగిలిన మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాల్సి రావడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలతో సంబంధం లేకుండా ప్రధాని పర్యటన ఒక షోగా ముగిసిందన్నారు. రాష్ట్రంలో పాలకులు మారారు తప్ప అవినీతి విధానాల్లో ఏమాత్రం తేడా లేదని నారాయణ ఆరోపించారు

# మావోయిస్టులతో చర్చలు ఉండవ్.. కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

'ఆపరేషన్ కగార్' నిలిపివేసి మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రి బండిసంజయ్ స్పందించారు. ఆదివారం కరీంనగర్ లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మావోయిస్టులతో చర్చలకు ప్రసక్తే లేదన్నారు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నోళ్లతో చర్చలు ఉండవ్ అని తేల్చి చెప్పారు. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుకు చేవారు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీతో సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి నక్సల్స్ చంపారని మండిపడ్డారు. అమాయక గిరిజనులను ఇన్‌ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు అని ఫైర్ అయ్యారు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అని, ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా నక్సల్స్‌తో మాటల్లేవు.. మాట్లాడుకోవడాల్లేవ్ అని స్పష్టం చేశారు.

కాంగ్రెస్, మోడీ కులగణన సర్వేకు పొంతన?

కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకమైనదని, ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం అని విమర్శించారు. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోడీ కులగణను పొంతనే ఉండదని తెలిపారు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీసీల జనాభాను తగ్గించి చూపారని ఆరోపించారు. కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదని, 6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోందని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నామని స్పష్టం చేశారు. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదని సూచించారు. అలాగే కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని బండి సంజయ్ నిలదీశారు.

# మైనింగ్ కేసులపై సమాధానం చెప్పాలిందే: మాజీ మంత్రి అనిల్ డిమాండ్

నెల్లూరు జిల్లా లో అక్రమంగా మైనింగ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. అయితే ఆ కేసులపై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై అక్రమంగా కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనింగ్ మాఫియా అరాచకాలు పెరిగిపోయాయని వ్యాఖ్యానించారు. ఉపాధి లేక వందలమంది రోడ్డున పడ్డారని ఆరోపించారు. నెల్లూరు జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పాలని అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. సమాధానం చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో జరుగుతున్న మైనింగ్ పై తమపై బురద చల్లుతున్నారన్నారు. తాము అక్రమమైనింగ్ చేయలేదని, అంతా దేవుడే చూసుకుంటారని అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.

# బందీగా ఉండాలని ఎవరూ కోరుకోరు.. జగ్గారెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

విద్యార్థులు, మహిళలు, రైతులు, యువత ఇలా అనేక మంది చాలా కష్టాలు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద నిరసన తెలిపే హక్కు కూడా ఉండేది కాదని అన్నారు. ధర్నా చౌక్‌ను ఎత్తేసి ఒక నియంతలాగా కేసీఆర్ పాలించాడని అన్నారు.

బీఆర్ఎస్‌కు పూర్తి భిన్నంగా కాంగ్రెస్ పాలన సాగుతోందని అన్నారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అనేక హామీలు అమలు చేశామని అన్నారు. 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. రైతులకు రైతుభరోసా, రుణమాఫీ చేశాం, మహిళలకు ఆర్టీసీల్లో ఉచిత ప్రయాణం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇలా చెప్పుకుంటే అనేక హామీలు 17 నెలల్లోనే అమలు చేశామని చెప్పారు. ఇలాంటి ప్రభుత్వాన్ని గద్దెదింపి మళ్లీ నియంత బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే ఎవరూ కోరుకోరు అని అన్నారు.

# సీజ్ చేసేయండి.. ఏ ఒక్కటీ వదలొద్దు.. అక్రమ నిర్మాణాలపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

ఈ పిటిషన్ పై విచారణ జరిపిన జస్టిస్ విజయసేన్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అక్రమ నిర్మాణాలపై కేసులో పెండింగ్ లో ఉన్నా కూడా సీజ్ చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు. అక్రమ కట్టడల విషయంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా నిర్ణయాలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించింది హైకోర్టు.

అక్రమ నిర్మాణాల విషయంలో షోకాజ్ నోటీసులు జారీ చేసి చోద్యం చూస్తూ కూర్చోవద్దని జీహెచ్ఎంసీని మందలించింది హైకోర్టు. షోకాజ్ నోటీసులను లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని.. ఎలాంటి ఆలస్యం చేయకుండా అక్రమ కట్టడాలపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది హైకోర్టు. ఈ తీర్పుతో అక్రమ నిర్మాణాలకు ఫుల్ స్టాప్ పడాలని అన్నారు జస్టిస్ రెడ్డి.

# పాకిస్థాన్‌కు మరో షాకిచ్చిన భారత్..!

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, పాకిస్తాన్‌తో 65 ఏళ్ల నాటి సింధు జల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పడానికి ఇండియా దౌత్యపరంగా తీసుకున్న అతిపెద్ద నిర్ణయం ఇది. ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం.. చీనాబ్ నదిపై ఉన్న బగ్లిహార్ ఆనకట్ట నుండి పాకిస్తాన్‌కు వెళ్లే నీటి ప్రవాహాన్ని భారత్ నిలిపివేసింది. జీలం నదిపై ఉన్న కిషన్‌గంగా ఆనకట్ట వద్ద కూడా ఇలాంటి చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

జమ్మూలోని రాంబన్‌లోని బాగ్లిహార్ జలవిద్యుత్ ఆనకట్ట, ఉత్తర కశ్మీర్‌లోని కిషన్‌గంగా జలవిద్యుత్ ఆనకట్ట ద్వారా ఇండియా తన వైపు నుండి నీటి విడుదల సమయాన్ని నియంత్రించగలదు. అంటే ఈ ఆనకట్టల ద్వారా పాకిస్తాన్‌కు చేరే నీటిని ఎటువంటి ముందస్తు హెచ్చరిక లేకుండా తగ్గించవచ్చు, అవసరం అయితే ప్రవాహాన్ని కూడా పెంచవచ్చు. ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో 1960లో ఇండియా, పాకిస్తాన్ మధ్య సింధు జల ఒప్పందం కుదిరింది. దీని కింద, సింధు నది, దాని ఉపనదుల నీటిని రెండు దేశాల మధ్య విభజించాలని నిర్ణయించారు. చీనాబ్ నదిపై నిర్మించిన బగ్లిహార్ ఆనకట్ట కూడా రెండు పొరుగు దేశాల మధ్య చాలా కాలంగా వివాదానికి దారితీసింది. ఈ విషయంలో పాకిస్తాన్ గతంలో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వం కోరింది. అదేవిధంగా కిషన్‌గంగా ఆనకట్ట కూడా చట్టపరమైన. దౌత్యపరమైన పరిశీలనను ఎదుర్కొంది.

పాకిస్థాన్‌కు సింధు వ్యవస్థ ఎందుకంత ముఖ్యమైనది?

ఈ ఒప్పందం ప్రకారం.. సింధు వ్యవస్థ పశ్చిమ నదుల(సింధు, చీనాబ్, జీలం) పై పాకిస్తాన్ నియంత్రణ కలిగి ఉంది. పాకిస్తాన్ సింధు నది వ్యవస్థలోని నీటిలో దాదాపు 93 శాతం నీటిపారుదల, విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగిస్తుంది. 80 శాతం వ్యవసాయ భూమి కూడా సింధు జలాలపైనే ఆధారపడి ఉంది. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ కారణంగానే ఒప్పందం వాయిదా పడిన తర్వాత పాకిస్తాన్ బెంబేలెత్తి పోతోంది. నీళ్లను ఆపితే యుద్ధం చేస్తామంటూ బెదిరింపులకు దిగుతోంది. ఒప్పందం వాయిదా వేస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించగానే.. పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ.. 'మా నీళ్లు సింధు నదిలో ప్రవహిస్తాయి, లేదా వారి రక్తం ప్రవహిస్తుంది' అని అన్నారు. ఈ ప్రకటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఒప్పందాన్ని వాయిదా వేసే నిర్ణయాన్ని పాకిస్తాన్ రాజకీయ నాయకులు ప్రత్యక్ష యుద్ధ ప్రకటనగా భావిస్తామని హెచ్చరించారు. వీటితో వారికి సింధు జలాలు ఎంత ముఖ్యమైనవో అర్థం చేసుకోవచ్చు.

# కాంగ్రెస్ పార్టీలో గొడవలు చూస్తుంటే బాధ అనిపిస్తుంది

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వివాదాలు, వర్గపోరు లాంటివి సహజమని, కానీ అవి పార్టీకి నష్టం కలిగించకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని అర్థం చేసుకోవాలంటే చాలాసేపు పడుతుందని, మన పార్టీ బలమే స్వేచ్ఛ, అదే బలహీనత కూడా అని ఆయన వ్యాఖ్యానించారు. నారాయణఖేడ్‌లో సంభవించిన గందరగోళ పరిస్థితులపై స్పందించిన దామోదర్ రాజనర్సింహ, అక్కడ ఎంపీ సురేష్, ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి ఉన్నా కూడా వివాదం చోటు చేసుకోవడం బాధ కలిగించిందని అన్నారు. ఇలాంటి గొడవలపై బాధ్యత తీసుకోవాల్సిన అవసరం మాకు ఉందని, మిగతా ప్రాంతాల్లో కూడా ఇటువంటి పరిస్థతులు జరిగితే, వాటిని సద్దుమణిగేలా చూస్తామని ఆయన తెలిపారు.

పార్టీలో వర్గాలు, అసంతృప్తులు ఉండటం సాధారణమేనని వ్యాఖ్యానించిన ఆయన, సమన్వయం అనేది అత్యంత కీలకమని, రాజకీయాల్లో బేధాలు ఉండొచ్చు, కానీ అవి పార్టీకి హానికరంగా మారకూడదు అని హితవు పలికారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ తీసుకున్న కుల గణన నిర్ణయం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అదేవిధంగా, మేమందరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి శిష్యులమని, ఆయన్ని ప్రతి రోజు గుర్తు చేసుకుంటామని ఆయన భావోద్వేగంగా తెలిపారు.

# దక్షిణ తెలంగాణకు గత ప్రభుత్వం అన్యాయం చేసింది: మంత్రి ఉత్తమ్

తెలంగాణలో యాసంగి పంట సేకరణకు సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ దేశంలో అత్యధిక వరి సాగు జరిగే రాష్ట్రంగా నిలిచిందని తెలిపారు. ఈ పంట సీజన్‌లో చివరి గింజ కొనుగోలు అయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలంటూ సూచించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పిన ఉత్తమ్, రాష్ట్రంలోని 84 శాతం మందికి సన్న బియ్యం అందించేందుకు ప్రభుత్వం ఏటా రూ.14,000 కోట్ల మేర ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు.

భవిష్యత్ సాగు అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నీటి వనరుల పరిరక్షణ, పునరుద్ధరణపై దృష్టిసారించిందని మంత్రి తెలిపారు. బచావత్ ట్రిబ్యునల్ తెలంగాణకు కేటాయించిన 811 టీఎంసీల నీటిని బీఆర్ఎస్ ప్రభుత్వం అంగీకరించిందని ఆరోపించారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే తెలంగాణ హక్కు కోసం బ్రిజేష్ ట్రిబ్యునల్ ఎదుట వాదనలు వినిపించినట్లు చెప్పారు. నాగార్జున సాగర్‌లో పూడిక తొలగింపు పనులు ప్రారంభించామన్నారు. దీనితోపాటు, కాలువల పరిరక్షణకు లస్కర్ల నియామకాలు చేస్తున్నామని, నిర్జీవంగా మారిన ఇరిగేషన్ శాఖను కొత్త నియామకాల ద్వారా బలోపేతం చేస్తున్నామని తెలిపారు.దక్షిణ తెలంగాణ సాగునీటి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. SLBC ప్రాజెక్టు పనుల వేగవంతం కోసం జాతీయ స్థాయిలో టెక్నికల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ పాలనలోనే పూర్తి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు కేటాయించినట్లు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం దక్షిణ తెలంగాణపై సాగునీటి ప్రాజెక్టుల విషయంలో అన్యాయం చేసిందని తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చు దక్షిణ తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు వెచ్చించినట్లయితే అవన్నీ ఇప్పటికే పూర్తయ్యేవని ఆయన అన్నారు. కృష్ణా జలాలలో తెలంగాణ వాటా కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు.

# అదే మన లక్ష్యం.. అదొక్కటి సక్రమంగా చేస్తే చాలు.. కలెక్టర్లకు మంత్రి పొంగులేటి బిగ్ టాస్క్

తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి నాంది పలికిన భూభారతి చట్టాన్ని దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు రాష్ట్రంలోని జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

ప్రజాకోణంలో తీసుకువచ్చిన ఈ భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు.. ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించడమే ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి కలెక్టర్ రెవెన్యూ సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలని చెప్పారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని కలెక్టర్లకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశం, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఒక కుట్రపూరితంగా, దురుద్దేశ్యంతో తీసుకొచ్చిన ధరణితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ధరణితో ప్రజల జీవితాలను ఆగమాగం చేసింది. ఎన్నో రైతు కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయి. గత ప్రభుత్వ పెద్దలే ధరణి దందాలకు అండదండలుగా నిలిచారు. ప్రజల ఆలోచనలకు భిన్నంగా గత పదేండ్లలో రాష్ట్రంలో భూ హక్కుల విధ్వంసం జరిగింది. రైతులకు రెవెన్యూ సేవలు దుర్భరంగా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనలు, ఆలోచనలకు అనుగుణంగా రైతు కళ్లల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. చట్టాన్ని తీసుకురావడం ఒక ఎత్తు కాగా దానిని అమలు చేయడం మరో ఎత్తు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరి సహకారంతో విజయవంతంగా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో భూ సమస్యపై కోర్టుకెళ్లడం తప్ప మరో మార్గం ఉండేదికాదు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అధికార యంత్రాంగం రైతుల దగ్గరకు వచ్చి వారి సమస్యను పరిష్కరిస్తుందన్నారు.

క్రాంతి KR TV
epaper.krtvnews.com
తెలంగాణ

# రాజకీయాలకు అతీతంగా ఇండ్లు లేని పేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల్లోనే జరగాలి**

**ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి**

**-గుండు వెంకటనర్సు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**

మోత్కూర్ 04 మే (క్రాంతి న్యూస్): గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక చేసి, రాజకీయాలకు అతీతంగా ఇండ్లు




లేని పేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అదివారం రోజున ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ. ఎన్నికల ముందు ఇండ్లులేని పేదలందరికి ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, గ్రామాలలో వందల్లో లబ్ధిదారులు ఉంటే పదుల్లో ఇండ్లు కేటాయించి, ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఇండ్లను ప్రకటించుకుంటూ, ఇండ్లు లేని నిరుపేదలను విస్మరిస్తున్నారని విమర్శించ్చారు. గ్రామాలలో సభలుపెట్టి ఇండ్లు లేని నిరుపేదల నుండి ధరఖాస్తులు స్వీకరించి, ప్రజాపాలన అందిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, ప్రజల సమక్షంలో గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక చేయకుండా, కమిటీల పేరుతో దొడ్డి దారిన తమ కార్యకర్తలను ఎంపిక చేయడం ఏమిటని ప్రశ్నించారు. గత పదెండ్లుగా ఇండ్లులేని పేదలు ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని, నిజాయితీగా అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనుకుంటే కమిటీలను రద్దుచేసి, రాజకీయాలకు అతీతంగా గ్రామ సభల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక బాధ్యత అధికారులకే అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, సైదులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త జనకులగణన చరిత్రాత్మకా నిర్ణయం

**- బిజెపిమండల అధ్యక్షుడు గుదే మధుసూదన్**



మోత్కూర్,04 మే (క్రాంతి న్యూస్ ): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని ముసిపట్ల గ్రామంలో బిజెపి మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం జనగణనలో భాగంగా కుల గణన చేపట్టాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయించడం పట్ల.. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి ఇంచార్జ్ శ్రీ కడియం రామచంద్రయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దేశ కులగణన చరిత్రపుటల్లో నిలిచిపోనుందని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తర్వాత ప్రతిపక్ష పార్టీలు.రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి. కుట్రలు, కుతంత్రాలు చేశారు. ముస్లింలందరినీ.బీసీల్లో చేర్చారు.



దేశానికి స్వతంత్రం వొచ్చినప్పటి నుంచి. ప్రజలను మతం పేరుతో విడగొడుతూ. మతఘర్షణలు సృష్టించిన కాంగ్రెస్ పార్టీ.కులాల పేరుతోనూ.సమాజాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేసిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలపై, బీసీలపై కపట ప్రేమను చూపించడం ఒక్కటే కాదు. వీలు చిక్కినపుడల్లా విషం కక్కిన సందర్భాలు కూడా చరిత్రలో ఎన్నో ఉన్నాయి. ఎస్సీ అయిన రామ్నాథ్ కోవింద్ ని,ఎస్టీ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినపుడు. వ్యతిరేకించి తమ పార్టీ అభ్యర్థులను బరిలో దింపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న మాదిగ రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించేందుకు.మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పూర్తి వివరాలు అందజేసిన తర్వాత ఎస్సీ వర్గీకరణకు మార్గం సుగమమైంది. స్థానిక బిజెపి సీనియర్ నాయకులు భీమిడి తిరుమలరెడ్డి స్వగృహంలో మండల ముఖ్య కార్యకర్త సమావేశంలో భాగంగా అనంతరం మండల సంరచన ప్రబారి దండ శ్రీనివాస్ రెడ్డి మండలనూతన కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ.

కార్యకర్తలు సైనికులాగా పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల నుండి సర్పంచ్లను గెలిపించుకోవాలన్నారు రాబోయే ఎన్నికలలో బిజెపి అధికారంలో రావడం ఖాయం అన్నారు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అమలుగానీ నటువంటి పథకాలను ప్రకటించి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే కుప్పకూలి పోతుందన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, ఏనుగు జితేందర్ రెడ్డి , గౌరీ శ్రీనివాస్,పోచం సోమయ్య మండల నాయకులు, భూత్ అధ్యక్షులు రాదరపు మల్లేశం, బండ నరసింహ, కొంపల్లి గణేష్, కంచర్ల సోమిరెడ్డి, లేల్లాల బాల నరసయ్య, గుంటి సతీష్, పైల్ల సతీష్ , ఐట్టబోయిన ఆంజనేయులు, నాయన ఉపేందర్ సుతారపు వెంకన్న, ముక్కాముల గణేష్, ఆళ్ల శివప్రసాద్ శ్యామల నరేందర్ , వెండి రజినీకాంత్, బత్తిని సతీష్, కక్కరేని మల్లేష్, కడమంచి సైదులు, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో మౌలిక సదుపాయాల కల్పనకు అతిపెద్ద ముందడుగు

తెలంగాణ రాష్ట్రంలో రహదారి మౌలిక వసతుల కల్పనకు ఒక విప్లవాత్మక ముందడుగు పడిందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక , ఉత్తరాధ్య విధానాల మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఆదివారం తన అధికారిక సోషల్ మీడియా వేదికగా ఒక



ప్రకటన విడుదల చేశారు. కేంద్ర రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ నెల 5న తెలంగాణ రాష్ట్రానికి వస్తారని, ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.5,413 కోట్ల విలువైన వివిధ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయబోతున్నారని వివరించారు.

ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని రవాణా వ్యవస్థ మరింత బలపడుతుందనీ, పారిశ్రామిక వృద్ధికి ఇది కీలకంగా మారుతుందనీ, పలు వేల ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయని కిషన్ రెడ్డి తెలిపారు. మోదీ ప్రభుత్వ కట్టుదిట్టమైన భద్రతా, అభివృద్ధి లక్ష్యాల ప్రకారం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణకు మౌలిక వసతుల రంగంలో నిరంతర సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ప్రాజెక్టుల వివరాలను చూస్తే, సిర్పూర్%-%కాగజ్‌నగర్ ప్రాంతానికి సంబంధించిన రహదారి అభివృద్ధికి ఒక్కటే రూ.3,862 కోట్ల వ్యయం కేటాయించబడి ఉంది. ఇందులో భాగంగా ఇప్పటికే రూ.3,694 కోట్లతో 123 కిలోమీటర్ల పొడవున రహదారులు నిర్మించబడ్డాయని, ఇవి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే 8.1 కిలోమీటర్ల కొత్త రహదారి నిర్మాణానికి రూ.168.47 కోట్లు మంజూరు చేసి భూమిపూజ నిర్వహించనున్నారు.

ఇక హైదరాబాద్ ప్రాంతానికి ప్రత్యేకంగా రూ.1,552.91 కోట్ల విలువైన ప్రాజెక్టులు కేటాయించబడ్డాయి. ఇందులో భాగంగా రూ.895.64 కోట్ల వ్యయంతో 22.57 కిలోమీటర్ల రహదారులు నిర్మించబడ్డాయి. మరోవైపు, రూ.657.27 కోట్లతో 20.87 కిలోమీటర్ల కొత్త రహదారి నిర్మాణానికి శంకుస్థాపన జరగనుంది. ఈ మొత్తం అభివృద్ధి ప్రణాళిక తెలంగాణ రాష్ట్రంలో రవాణా సౌలభ్యతను పెంచడంతో పాటు, ప్రాంతీయ అనుసంధానాన్ని బలోపేతం చేసి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- జిల్లాలో సాగునీరు ఇబ్బందులు దూరం చేసేందుకే పనులు
- ధాన్యం కొనుగోళ్లు, తూకం తదితర అంశాలపై అన్నదాతలు ఆలోచన చేయాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నుంచి నీటి విడుదల

కోనరావుపేట మే 04 (క్రాంతి న్యూస్ ): రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండలం మల్కపేటలోని మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వార నీటిని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం నీటిని విడుదల చేశారు. అనంతరం సభలో విప్ మాట్లాడుతూ.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కుడి కాలువ కు నీటిని విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు.మల్కపేట రిజర్వాయర్ కుడికాలు ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సాగునీరు అందనుందని విప్ వెల్లడించారు. ప్యాకేజీ 9లో భాగంగా మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట, మంగళపల్లి గ్రామాలకు, అలాగే వేములవాడ మండలం మారుపాక వరకు నీటిని విడుదల చేశామని తెలిపారు. మల్కపేట కుడి కాలువకు 250 క్యూసెక్కులు విడుదల చేశామని, దాదాపు 8 వేల ఎకరాలకు సాగునీరు, అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుందని విప్ వివరించారు.దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణహిత చేవెళ్ల అంబేద్కర్ సుజల స్రవంతి పేరిట మన ప్రాంతానికి సాగునీరు తీసుకురావడానికి నర్మాలలో ఎగువ మానేరు వరకు సాగునీరు తీసుకపోయే క్రమంలో ఎల్ఎండి కరీంనగర్, మిడ్ మానేరు నిర్మాణం చేసుకొని వరద కాలువను తవ్వుకొని, ఎస్సారెస్పీ ద్వారా మిడ్ మానేరు నింపుకొని అక్కడినుండి పంపు చేసుకుని మల్కపేట, ఎగువ మానేరు కు నింపుకోవడానికి 2008లో రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది..2003లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ఒక రోజు నర్మాలలో నిద్ర చేసిన రోజు వేములవాడ సిరిసిల్ల ప్రాంతం నుండి వేలాదిమంది వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. 2009లో సుదర్శన్ రెడ్డి ఇరిగేషన్ మినిస్టర్ గా ఉన్నప్పుడు శంకుస్థాపన చేయడం జరిగిందని వివరించారు.ఆరోజు ఈ ప్రాజెక్టుకు ప్రాణహిత చేవెళ్ల అంబేద్కర్ సుజల స్రవంతి అనే పేరు ఉండేది తదుపరి పేరు




మార్చి కాలేశ్వరం ప్యాకేజీ 9గా పేరు మార్చారు..పదేళ్లుగా పడావు పడ్డ కాలువ పనులను పూర్తి చేసి అందులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని తెలిపారు.రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో మంత్రులతో మాట్లాడి ఎల్లారెడ్డిపేట వరకు రైతాంగానికి నీటిని విడుదల చేయడం జరిగిందని వివరించారు.ఆరోజు మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర తండా, అల్మాస్పూర్ రాజన్నపేట దేవుని గుడి తండా, గొల్లపల్లి బాక్యం పల్లి తిమ్మాపూర్ వరకు నీటిని విడుదల చేయడం జరిగిందని చెప్పారు. సుమారు 5000 ఎకరాలకు సాగు నీరు విడుదల చేయడం జరిగిందని విప్ గుర్తు చేశారు .ఎక్కడ ఇబ్బంది ఉన్నా దాన్ని తీర్చే బాధ్యత తీసుకుంటున్నామని స్పష్టం చేశారు...రైట్ మెన్ కెనాల్ ద్వారా సిరిసిల్ల వేములవాడ కొనరావుపేట మండలాల్లోని గ్రామాలకు 25694 ఎకరాల ఆయకట్టు కు నీరు అందుతుంది.. భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందజేసి కాలువ పనులు ప్రారంభం చెసి నీటిని విడుదల చేశామని తెలిపారు.

ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకు 70 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని మరో 70 ఎకరాలు భూసేకరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గత బకాయిలను కూడా చెల్లించడం జరిగిందని విప్ వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ధనిక పేద తేడా లేకుండా మేనిఫెస్టో లో చెప్పకున్నా సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు..అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే మల్కపేట రామాలయం వరకు 90 లక్షలతో సీసీ రోడు నిర్మాణం చేపట్టడం జరిగిందని, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని విప్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు పై ఆందోళన చేసిన వారు తెలుసుకోవాలి...

ఇటీవల కొందరు వరి ధాన్యం కొనుగోలు పై ఆందోళనలు చేశారని, వారు ఒక విషయం తెలుసుకోవాలని సూచించారు. సిరిసిల్ల జిల్లాలో యాసంగి మే 01 నాటికి 2021-22 లో 233 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని,

2022-23 లో 9 వేల 424 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2023-24 లో 67 వేల 520 మెట్రిప్ టన్నులు, ఈ సీజన్లో ఈ ఏడాది నిన్నటి వరకు 72 వేల 484 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశామని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఒక రైతుతో మాట్లాడితే గతంలో ఏ విధంగా మోసం చేశారో చెప్పారని వివరించారు.తాలు తప్ప పేరుతో రైతులను మోసం చేసి సంచికి 44 కిలోలు జోకీ రైతులను నిలువునా ముంచారని విమర్శించారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వకున్నా రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని ఇంటర్మీడియట్ గోదాములు పెట్టి వడ్లను దిగుమతి చేసుకోవడం జరుగుతుందన్నారు...

## ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రం

మహిళ తల్లులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో 600 కొట్లు బ్యాంకు లింకేజి చేయడం జరిగిందన్నారు..కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.ఇప్పటికే 30 లక్షలతో ఎలక్ట్రిక్ బస్సు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ధరణి చట్టంతో రైతులు చాలా ఇబ్బంది పడ్డారని వాటిని పరిష్కరించేందుకే భూ భారతి చట్టం అమలు చేయనున్నామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి ఈ ఈ కిషోర్, డీఈలు సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్ నీటిపారుదల శాఖ అధికారులు, డి ఆర్ డి ఓ శేషాద్రి మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రభాకర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఏపీఎం రాకేష్, అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి మరో అంతర్జాతీయ సంస్థ..

### ఆ ప్రాంతానికి మహర్దశ, ఈ నెల్లోనే శంకుస్థాపన!




అమరావతి ,04 మే (క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ పరిశ్రమ రానుంది. మరో అంతర్జాతీయ కంపెనీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఎల్‌జీ ఏపీలో పెట్టుబడి పెట్టనున్నట్లు సమాచారం. తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో రూ.5000 కోట్ల పెట్టుబడితో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. మే ఎనిమిదో తేదీన శ్రీసిటీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు సమాచారం. శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏపీకి ఎల్‌జీ పరిశ్రమను తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా కృషి చేసినట్లు చెప్పుకొచ్చారు.

ఎల్‌జీ కంపెనీకి ప్రస్తుతం దేశంలో రెండే తయారీ ప్లాంట్లు ఉన్నాయి. ఒకటి పుణెలో, మరొకటి నోయిడాలో ఉంది. ఇక మూడో తయారీ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని ఎల్‌జీ కంపెనీ భావిస్తున్నట్లు సమాచారం. మూడో ప్లాంట్‌ను దక్షిణ భారతదేశంలో ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఏపీలోని శ్రీసిటీని ఎంపిక చేసుకున్నట్లు సమాచారం. శ్రీసిటీలో ఏర్పాటయ్యే ఎల్‌జీ తయారీ ప్లాంట్‌లో రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, టీవీలు, కంప్రెషర్లు వంటి కంజ్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారు చేయనున్నారు. ప్లాంట్ ఏర్పాటైన రెండు నుంచి మూడేళ్ల తర్వాత వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించనున్నట్లు సమాచారం.

ఎల్‌జీ పరిశ్రమ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా పలు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిసింది. 20 ఏళ్ల పాటు నీటి సరఫరాలో వందశాతం రాయితీ, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు సమాచారం. శ్రీసిటీలో ఏర్పాటయ్యే ఎల్‌జీ ప్లాంట్ ద్వారా ఇటు రాయలసీమతో పాటుగా పొరుగున ఉన్న నెల్లూరు జిల్లాకు కూడా ప్రయోజనం చేకూరనుంది. ఈ ప్రాంతంలో పారిశ్రామికవృద్ధితో పాటుగా స్థానికులకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెప్తున్నారు. ఇక శ్రీసిటీని 2008లో ప్రారంభించారు. నాలుగు పోర్టులు, రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలకు శ్రీసిటీ అనుసంధానమైంది. దీంతో లాజిస్టిక్ హబ్‌గా శ్రీసిటీ రూపుదిద్దుకుంటోంది. ఇప్పుడు ఎల్‌జీ సంస్థ కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావటంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడనున్నాయి.

# ఏపీలో వారందరికీ శుభవార్త..

## తెల్లరేషన్ కార్డు ఉంటే చాలు, 50 శాతం రాయితీ..



అమరావతి ,04 మే (క్రాంతి న్యూస్ ):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని పశువుల పెంపకందారులకు ఏపీ ప్రభుత్వం ఊరట నిచ్చే నిర్ణయం తీసుకుంది. ఎండాకాలం కావటంతో పశువులకు పచ్చగడ్డి దొరకటం కష్టం. దీంతో పశువులకు సరైన పోషణ లేక పాల దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పశువుల పెంపకందారులకు ఉపయోగపడేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు 50 శాతం రాయితీపై దాణా అందించాలని నిర్ణయించింది.

ఏపీకి గూగుల్.. చంద్రబాబు కీలక ప్రకటన..

20 శాతం ప్రోటీన్ కలిగిన బలవర్ధకమైన దాణాను 50 శాతం రాయితీపై రైతులకు అందించాలని ఏపీ పశుసంవర్ధక నిర్ణయం తీసుకుంది. 50 కేజీల దాణా బస్తాను రూ.1100 చొప్పున కొని రైతులకు రూ.555 లకే అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాయితీ కల్పించడం ద్వారా ఆర్థికంగా ప్రభుత్వం మీద భారం పడినప్పటికీ వేసవి కాలంలో పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు, పాల దిగుబడి తగ్గకుండా చూసుకునేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని అధికారులు చెప్తున్నారు.

ఏపీ యువతకు గుడ్ న్యూస్..

మరోవైపు ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా 21 లక్షల మంది పశువుల పెంపకందారులకు లబ్ధి కలగనుంది. వ్యవసాయం చేసే రైతులు సేద్యంతోపాటు వ్యవసాయానికి అనుబంధంగా పాడి పశవుల పెంపకం, కోళ్ల పెంపకం వంటి పనులు చేపడుతూ ఉంటారు. అయితే ఎండాకాలం కావటంతో పశుగ్రాసం దొరక్క ఇబ్బందులు పడతారనే ఉద్దేశంతో వారికి ఉపయోగపడేలా 50 శాతం రాయితీతో రైతులకు పశువుల దాణా అందించాలని ఏపీ పశు సంవర్ధక శాఖ నిర్ణయించింది. ఈ పశువుల దాణాను కిలో రూ.22.11 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. రైతు సేవాకేంద్రాలు, పశు వైద్యశాలల ద్వారా రూ.11.10కు అందించనున్నారు.

రాయితీ పొందేందుకు అర్హతలు

50 శాతం రాయితీతో పశువుల దాణా పొందేందుకు తెల్ల రేషన్ కార్డు కలిగినవారు అర్హులు. ఒక్కో కుటుంబానికి 2 పెద్ద పశువులు, ఒక దూడకు కలిపి గరిష్టంగా 90 రోజులకు పశువుల దాణాను అందిస్తారు. విడతల వారీగా 450 కిలోల పశువుల దాణాను సబ్సిడీ మీద అందజేస్తారు. ఇక ఇందుకోసం ఏపీ ప్రభుత్వం రూ.69 కోట్లు ఖర్చు చేయనుంది. మొత్తం 31,067 టన్నుల పశువుల దాణాను ఏపీ పశుసంవర్ధక శాఖ పంపిణీ చేయనుంది. అర్హులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులు కోరుతున్నారు. వేసవి కాలంలో పశువుల పోషణకు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని.. పాల దిగుబడి దక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## డ్వాక్రా మహిళలకు ఏపీ ప్రభుత్వం శుభవార్త.. ఇకపై ఇంటి నుంచే





అమరావతి ,04 మే (క్రాంతి న్యూస్ ):ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం.. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ.. ప్రజా పాలన అందిస్తోంది. ప్రభుత్వ సేవలు ప్రజలందరికీ సులువుగా అందుబాటులో ఉండేలా వాట్సాప్ గవర్నెన్స్‌ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా వందల ప్రభుత్వ సర్వీసులు ప్రజల అర చేతుల్లోకి వచ్చి చేరాయి. దాంతో ప్రజలు ఇంట్లో నుంచే ప్రభుత్వ సర్వీసులు సులభంగా పొందవచ్చు. ఈ క్రమంలో తాజాగా ఏపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు శుభవార్త చెప్పింది. వారు ఇకపై ఇంటి వద్ద నుంచే డ్వాక్రా రుణాలు, పొదుపు చెల్లించిలే.. వారి కోసం ఓ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

డ్వాక్రా మహిళల కోసం యాప్..


డ్వాక్రా రుణ వాయిదాల చెల్లింపు కోసం మహిళలు ప్రతీ నెల బ్యాంకులకు వెళ్తుంటారు. అక్కడకు వెళ్లి గంటల తరబడి క్యూలైన్లో నిలబడి అవస్థలు పడుతుంటారు. ఈక్రమంలో ఏపీ ప్రభుత్వం.. ఈ సమస్యలను అధిగమించేందుకు, స్వయం సహాయక సంఘాల రుణ చెల్లింపు సులభం చేసేలా.. వారి కోసం ఓ యాప్ తీసుకొచ్చే ఆలోచనలో ఉంది. ఈ కొత్త మొబైల్ యాప్‌తో స్వయం సహాయక సంఘాల సభ్యులు చాలా సులభంగా, పారదర్శకతతో రుణాల చెల్లింపులను సులభతరం చేసే అవకాశం ఉంది.

డ్వాక్రా రుణాల చెల్లింపు కోసం గ్రూప్ తరపున ప్రతి నెలా ఒకరు డబ్బులు వసూలు చేసి వాటిని బ్యాంకుల్లో జమ చేస్తుంటారు. ఒక వ్యక్తి పని మానుకుని.. రోజంతా దీని కోసమే కేటాయించాల్సి వస్తుంది. అలానే స్త్రీనిధి రుణాలకు సంబంధించి వసూలు చేసిన వాళ్లు బ్యాంకులో నగదు జమ చేయకపోవడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. వీటి పరిష్కారం కోసం ప్రభుత్వం రుణ చెల్లింపు ప్రక్రియను ఆన్ లైన్ చేయాలని భావించింది. దీనిలో భాగంగా డ్వాక్రా రుణ చెల్లింపు యాప్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

యాప్ వల్ల లాభాలు..: ఈ యాప్ అందుబాటులోకి వస్తే.. డ్వాక్రా సభ్యులు తమ రుణ వాయిదాల చెల్లింపు కోసం బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంటి నుంచే వాయిదాలు చెల్లించుకోవచ్చు. అంతేకాక యాప్ వినియోగం వల్ల డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించవచ్చు. నగదు బదిలీ మోసాలు తగ్గుతాయి. తక్షణ చెల్లింపుతో సభ్యుల సమయం ఆదా అవుతుంది.

డ్వాక్రా మహిళలకు భారీగా రుణాలు : డ్వాక్రా మహిళలకు కూటమి సర్కార్ భారీ సంఖ్యలో రుణాలు ఇవ్వడంతో పాటుగా వాటితో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు చర్యలు కూడా తీసుకుంటుంది. వచ్చే ఏడాది మార్చి లోపు 89 లక్షల మంది డ్వాక్రా మహిళలకు రూ.61,964 కోట్ల రుణాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే డ్వాక్రా మహిళలు కోరుకున్న రంగాల్లో వారికి శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ఒక ప్రణాళిక సిద్ధం చేసింది. అగ్రికల్చర్, ఫిషరీస్, హార్టికల్చర్, పశుసంపద, సెరీకల్చర్ ఇతర రంగాలకు సంబంధించి ప్రభుత్వం డ్వాక్రా రుణాలు మంజూరు చేయనుంది.

# టీటీడీకి భక్తుడి కళ్లు చెదిరే విరాళం..



తిరుమల ,04 మే (క్రాంతి న్యూస్ ):తిరుమల శ్రీవారికి మరో భారీ విరాళం అందింది. బెంగళూరుకు చెందిన సంస్థ టీటీడీకి కోటీ 50 లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించింది. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు బెంగళూరుకు చెందిన సుయుగ్ వెంచర్స్ ఎల్‌ఎల్‌పీ అనే సంస్థ రూ.1.50 కోట్లు విరాళంగా అందించింది. సుయుగ్ వెంచర్స్ ఎల్‌ఎల్‌పీ కంపెనీ ఛైర్మన్ యతీష్ సూరినేని.. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడును ఆదివారం కలిసి విరాళం తాలూకు చెక్కును ఆయన చేతికి అందజేశారు. ఈ సందర్భంగా దాతను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అభినందించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తులు హుండీల ద్వారా శ్రీవారికి తమ కానుకలు సమర్పించుకుంటూ ఉంటారు. మరికొంతమంది భక్తులు టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు విరాళాలు అందిస్తూ శ్రీవారి కృపకు పాత్రులవుతూ ఉంటారు. ఈ క్రమంలోనే టీటీడీ ట్రస్టులకు భారీగా విరాళాలు అందుతూ ఉంటాయి.

శ్రీవారి ఆలయ నిర్మాణ ట్రస్ట్, ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్, ప్రాణదాన ట్రస్టు ఇలా అనేక ట్రస్టుల ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యాలతో పాటుగా, సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేపడుతోంది. దీంతో తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఏడుకొండలకు వచ్చే వీఐపీలు, పారిశ్రామికవేత్తలు టీటీడీ ట్రస్టులకు విరాళం అందించి సామాజిక సేవా కార్యక్రమాల్లో తాము కూడా భాగమవుతుంటారు. ఇక దాతల నుంచి వచ్చే విరాళాలను తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి, టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ఆలయాల నిర్వహణకు అధికారులు ఉపయోగిస్తూ ఉంటారు.

తిరుపతి కోదండరామాలయంలో పుష్పయాగ మహోత్సవం

మరోవైపు తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో శనివారం పుష్పయాగాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో భాగంగా స్వామివారికి స్నపన తిరుమంజనం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అర్చకుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల మధ్య పుష్పయాగం అత్యంత వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరుపూలు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజాపూలు, తామర, కలువ, మొగలిరేకులు వంటి 12 రకాల పూలతో పాటు, ఆరు రకాల ఆకులను కలిపి పుష్పయాగం నిర్వహించారు. పుష్పయాగంలో మొత్తం 3 టన్నుల పూలను ఉపయోగించారు. ఈ మూడు టన్నుల పూలను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దాతలు అందజేశారు. శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని పుష్పయాగం చేపట్టడం ఆనవాయితీ.

## 50 ఏళ్లుగా హీరోగా.. ప్రపంచంలో ఎవడూ లేడు.. నేనేంటో చూపిస్తా: నందమూరి బాలకృష్ణ

హిందూపురం,04 మే (క్రాంతి న్యూస్ ): టాలీవుడ్ సీనియర్ హీరో, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇటీవల 'పద్మభూషణ్' అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న హిందూపురంలో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పౌరసన్మాన సభ పేరుతో



జరిగిన ఈ కార్యక్రమానికి బాలయ్య తన సతీమణి వసుంధరతో కలిసి హాజరయ్యారు. భారీ సంఖ్యలో అభిమానులు తరలి వచ్చిన ఈ వేడుకలో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొని నందమూరి హీరోతో తమకున్న అనుబంధం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా బాలకృష్ణ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసారు.

"పద్మభూషణ్ వరించిన సందర్భంగా హిందూపురంలో ఈ పౌర సన్మానం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఒకరకంగా హిందూపురం నాకు రెండో పుట్టినిల్లు. హిందూపురం అంటే నందమూరి పురం. సినిమా ఈవెంట్ కంటే ఎంతో అద్భుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి కారకులైన అందరికీ కృతజ్ఞతలు. నేను భగవంతుడికి అభిమానులకు మధ్య సందానకర్తని. ఎందుకంటే నాకు పద్మభూషణ్ వస్తే మీరు సొంతంగా భావించి ఇలా పండగలా జరుపుకుంటున్నారు. నాన్న తర్వాత మా అన్న హరికృష్ణ, ఆ తర్వాత నన్ను మీవాడిలా మీలో ఒకడిగా మీ గుండెల్లో పెట్టుకున్నారు. నా గుండెల్లో మీరంతా సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ఇది నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా" అని బాలకృష్ణ అన్నారు.

"పద్మభూషణ్ మీకు చాలా ఆలస్యంగా ఇచ్చారని చాలామంది అన్నారు. కాదు సరైన సమయంలోనే ఇచ్చారని చెప్పాను. నా జీవితంలో ఏ సంఘటనలైనా అలానే జరిగాయి. నా నిజ జీవితంలో సంఘటనలకు సినిమాల్లో నేను చేసే పాత్రలకు ఎంతో సారూప్యం ఉంటుంది. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్, 'శ్రీరామరాజ్యం'లో రాముడిగా నటించడం.. ఇలా ప్రతిదీ నాకు కలిసొచ్చింది. నాన్న శతజయంతి జరపుకోవడం, మూడోసారి నేను ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడం, బసవతారకం హాస్పిటల్ ఛైర్మన్ గా 15వ సంవత్సరంలో అడుగుపెట్టడం.. అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ నాలుగు వరుస హిట్లు అందుకోవడం.. హీరోగా 50 ఏళ్లు పూర్తికావడం.. ఈ తరుణంలో పద్మభూషణ్ వచ్చింది. అందుకే సరైన సమయంలోనే వచ్చిందని అంటున్నా"

"50 సంవత్సరాలుగా హీరోగా నటించిన నటుడు ప్రపంచంలో ఎవడూ లేడు. చాలామంది హీరోలు మధ్యలో క్యారక్టర్ ఆర్టిస్టులుగా దారి మళ్ళడం జరిగింది. కానీ 50 ఏళ్లు హీరోగా నిలబడటానికి నాకు అంతగా శక్తినిచ్చిన తెలుగుజాతికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా. బాలకృష్ణ గురించి చాలా రకాలుగా మాట్లాడుకుంటుంటారు. 'ఏం చూసుకుని.. బాలకృష్ణకు అంత పొగరు' అని అంటుంటారు. నన్ను చూసుకునే నాకు పొగరు అని నేను అంటాను. నా మాట సూటిగా ఉంటుంది.. నా బాట ముక్కుసూటిగా ఉంటుంది" అని బాలకృష్ణ పేర్కొన్నారు."చరిత్ర సృష్టించాలన్నా నేనే.. దాన్ని తిరగరాయాలన్నా నేనే. అదే నా నినాదం.. అదే నా సంతకం. నా రెండో ఇన్నింగ్స్ ఇప్పుడు మొదలైందని నేను చాలాసార్లు చెప్పాను. నాలుగు హిట్లు ఇచ్చిన తర్వాత నా రెండో ఇన్నింగ్స్ ,మొదలవుతుందని చెప్తున్నా. ఇక్కడి నుంచి నేనేంటో చూపిస్తా. తెలుగు సినీ పరిశ్రమలో ఇక నుంచి మీరు ఊహించనటువంటి సినిమాలు చేస్తాను" అని బాలకృష్ణ చెప్పుకొచ్చారు.

# కెపిహెచ్బిలో సందడి చేసిన కాజల్ అగర్వాల్



కూకట్ పల్లి ,04 మే (క్రాంతి న్యూస్ ,): కెపిహెచ్బి లోనీ నెక్సస్ మాల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన గోకులం సిగ్నేచర్ జవెల్స్ ను ఈరోజు ప్రముఖ సినీ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు క్లాసిక్ జ్యువెలరీ ధరించడం అంటే ఎంతో ఇష్టమని గోకులం సిగ్నేచర్ జువెలర్స్ లో మగవలకు కావలసిన అన్ని రకాల డిజైన్లతో లభ్యమవుతాయని తెలియజేశారు. జువెలర్స్ నిర్వాహకులలో ఒకరైన బాబురావు మాట్లాడుతూ మా వద్ద సిల్వర్ ఆర్టికల్స్. సిల్వర్ జ్యూలరి. ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ ఈ మూడు రకాలలో ఎక్సెంట్ కలెక్షన్స్ రకరకాల డిజైన్లలో లభ్యమవుతాయి అన్నారు. వారం రోజులపాటు మా స్టోర్లో షాపింగ్ చేసేవారికి ఓపెనింగ్ ప్రారంభ ఆఫర్స్ వర్తిస్తాయని తెలియజేశారు.

# మే 8న జరిగే బీసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి : బీసీ బిడ్డ చేరాల వంశీ

మంచిర్యాల,04 మే (క్రాంతి న్యూస్ ): బీసీల హక్కుల కోసం గత 12 సంవత్సరాలుగా పోరాడుతూ, గతంలో కుల గణన సాధన కోసం ఆమరణ నిరహార దీక్షతో రాష్ట్రంలో కుల గణన సాధించి, దేశ వ్యాప్తంగా కుల గణన సాధన కోసం డిల్లీలో పోరాడి గ్రామ.. గ్రామాన బీ.సి ల జాగృతికై మేమెంతో... మాకంత పలెబాట యాత్రను నిర్వహిస్తున్న బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ గారిని జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాకు ఘనంగా స్వాగతం పలికి యాత్రకి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది..

ఈ సందర్భంగా జక్కని సంజయ్ నేత మాట్లాడుతూ... కుల గణన సాధన కోసం గత 6 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తున్నామని, పలు మార్లు డిల్లీలో దీక్షలు చేశామని, జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేశామని, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలో పోరాటాలు చేశామని, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను కలిసి వినతులు చేసి కుల గణన కోసం ఎన్డీఏ కూటమి, ఇండియా కూటమి పార్టీలను ఒప్పించమని చివరకు 22 రోజుల బీసీ ఆజాది సత్యాగ్రహ దీక్ష చేశామని ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి కుల గణన చేస్తామని ప్రకటించిందని అన్నారు, ఈ విజయం మరింత బాధ్యతను పెంచిందని రానున్న రోజుల్లో బీసీలకు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటా అమలు కోసం పోరాటం చేస్తామని అన్నారు, కుల గణన సరియైన పద్ధతిలో జరిగే వరకు మా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. పల్లె పల్లెలో బీసీల పోరాటాన్ని బలోపేతం చేయడానికి ఈ నెల 5 నుంచి బీసీ మేలు కోలుపు యాత్ర అసిఫాబాద్, వాంకిడి నుంచి ప్రారంభం చేస్తున్నామని ఈ యాత్రకు బీసీ లో ఉన్న సబ్బండ వర్గాలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు, ఈ యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలు పర్యటన చేయడం జరుగుతుందని తెలిపారు



ఈ సందర్భంగా జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ మాట్లాడుతూ.... బీసీల హక్కుల కొరకు గ్రామ.. గ్రామాన బీ.సి ల జాగృతికై మేమెంతో... మాకంత పల్లెబాటను రేపు అనగా 05-05-2025 సోమవారం నుంచి అసిఫాబాద్ వాంకిడి నుంచి బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ గారు ప్రారంభించడం జరుగుతుందాని హ పల్లెబాట యాత్ర ఈనెల 8వ తేదీన మంచిర్యాల జిల్లాకి చేరుకోవడం జరుగుతుందని. అయొక్క పలేబాటకు యాత్రకు మద్దతుగా బీసీ కుటుంబ సభ్యులందరం కలిసి యాత్రలోని సభ్యులకు స్వాగతం తెలిపి మంచిర్యాల జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ యొక్క రౌండ్ టేబుల్ సమావేశానికి మంచిర్యాల జిల్లాలో ఉన్న బీసీ మేధావులు, కవులు, కళాకారులు, వివిధ పార్టీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు, బిసి కుటుంబ సభ్యులందరూ మరియు సబ్బండ వర్గాలు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మనోహర్ బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రావు బీసీ నాయకులు పేరం అలేఖ్య బీసీ మహిళా జేఏసీ జిల్లా కన్వీనర్ కాలికోట కవిత బిసి మహిళా జేఏసీ జిల్లా కోకన్వీనర్ గజ్జల్లి వెంకన్న బీసీ జేఏసీ జిల్లా నాయకులు కుమార్ గడ్డ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బీసీ జిల్లా నాయకులు కొట్టే నటేశ్వర్ బీసీ నాయకులు వేముల మల్లేష్, గుండు రాజేష్, కోమటి రాజు,పెద్దన్న చంద్రకాంత్, ఎండి లతీఫ్, గాజుల ప్రభాకర్, లింగన్నపేట విజయ్ తదితర బీసీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# దివి నుండి భువికి గంగను తీసుకువచ్చిన మహనీయుడు భగీరథుడు

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



మంచిర్యాల,04 మే (క్రాంతి న్యూస్ ): తన ముత్తాతలకు స్వర్గ ప్రాప్తి లభించడానికి కఠోర తపస్సు చేసి దివి నుండి గంగను భూమికి తీసుకువచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి వేడుకలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సగరుని మునిమనవడు అయిన భగీరథుడు కఠోర తపస్సు చేసి గంగను భువికి తీసుకువచ్చాడని చరిత్ర చెబుతుందని అన్నారు. సగరుని వంశస్థులు భవన నిర్మాణ పనులు చేపడతారని, ఉప్పు విక్రయదారులుగా, కార్మికులుగా ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. భవన నిర్మాణ రంగంలో శిక్షణ అందించి, అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. భగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలని సగర కులస్తులు కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రవుఫ్ ఖాన్, సాంఘిక సంక్షేమాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ ఈ. డి. దుర్గాప్రసాద్, సంక్షేమ అధికారులు, భగీరథ వంశస్థులు, డి.ఆర్.పి.లు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండలంలో నేటి నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహణ.

## అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి.



ఖమ్మం,04 మే (క్రాంతి న్యూస్ ): నేటి నుండి బోనకల్ మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి నుండి ఈ నెల 16 వరకు రెండు బృందాలతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఒక బృందానికి బోనకల్ తహసీల్దార్, రెండో బృందానికి మధిర మండల తహసీల్దార్ నేతృత్వం వహిస్తారని తెలిపారు. సోమవారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు బోనకల్ మండలం గార్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూసదస్సు నిర్వహించనున్నట్లు, రైతులు, భూ సమస్యలు ఉన్నవారు పాల్గొని తమ సమస్యలను లిఖితపూర్వకంగా తెలుపుతూ, దరఖాస్తులు అందజేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో సాగర సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు




వనపర్తి, 04 మే (క్రాంతి న్యూస్ ,): వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు జరిగినవి ఈ సందర్భంగా వనపర్తి జిల్లా సగర సంగం కుల బంధువులు మరియు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యఅతిథిగా డి వై ఎస్ ఓ సుధీర్ కుమార్ రెడ్డి పాల్గొని భగీరథుడు తన కఠోర తపస్సు తో గంగా జలాన్ని దివి నుండి భువికి తీసుకొచ్చి సమస్త జీవకోటికి ప్రాణాదారాన్ని అందించిన మహనీయులు శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వం మరియు జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.. ప్రభుత్వం అధికారికంగా ఇట్టి వేడుకలను నిర్వహించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమం లో వనపర్తి మున్సిపల్ కమిషనర్ గారు ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఏవో పాండురంగం బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మరియు సిబ్బంది అంజన్ రాజ్ కృపాదానం ఎండి సలీం బాసిత్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ గౌడ్ నరేందర్ రెడ్డి కురుమూర్తి నరేష్ కుమార్ ఎండి రఫీక్ శ్రీమతి విజయలక్ష్మి సగర సంగం రాష్ట్ర నాయకులు చిలుక సత్యం సాగర్ సాగర సంగం జిల్లా నాయకులు గొబ్బూరి చేన్న రాయుడు సింగిల్ విండో డైరెక్టర్ చిలుక సంజీవ్ సాగర్ వనపర్తి పట్టణం సాగర సంగం అధ్యక్షులు చీర గోవర్ధన్ సాగర్ సగర సంగం నాయకులు చీర్ల పెద్దనాగులు వనపర్తి పట్టణ సగర సంగం మాజీ ఉపాధ్యక్షులు సుగురు మురళి సాగర్ మరికుంట సగర సంగం నాయకులు శాంతయ్య సాగర్ చీర్ల రాజు సాగర్ చీర్ల గోవర్ధన్ చీర్ల కుమార్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని భగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.. జై సగర.. జై ఉప్పర.. జై భగీరథ.. జై జై జై భగీరథ జైశ్రీరామ్ అని నినాదాలు చేయడం జరిగింది.

# శేష జీవితం ప్రజాసేవకు అంకితమవ్వాలి

## ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి,04 మే (క్రాంతి న్యూస్ ): పదవీ విరమణ పొందిన ప్రతి ఒక్కరి శేషజీవితం ఏదో రకంగా ప్రజాసేవకు అంకితం ఇవ్వాలని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు సూచించారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని ఎం వై ఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఎంపిపిఎస్ ఎన్టీఆర్ నగర్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించే గులాబ్ రాణి గారి పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు గులాబ్ రాణి గారితో పాటు భర్త మాజీ ఎంపీటీసీ దామోదర్ గారి దంపతులిద్దరికీ శాలువా, పూలమాలలతో సన్మానించారు. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ నుంచి అందించే బెనిఫిట్స్ అందించడంలో ఏదైనా జాప్యం జరుగుతే దానిని తన దృష్టికి తీసుకురావాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం పదవి విరమణ పొందిన గులాబ్ రాణి గారి దంపతులు ప్రజా సేవ చేయడానికి ముందుకు వస్తే తాను ఎల్లవేళలా సహకరిస్తానని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ బాల మానస మహా విద్యాపీఠంలో ధన్వంతరి సహిత హనుమాన్ మహా యజ్ఞం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

పరకాల,04 మే (క్రాంతి న్యూస్ ): దామెర మండలం, పులుకుర్తి గ్రామ శివారులోని సద్గురు లక్ష్మీనారాయణ గురు భవాని ఆధ్వర్యంలోని శ్రీ బాల మానస మహా విద్యాపీఠం ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న ధన్వంతరి సహిత హనుమాన్ మహా యజ్ఞం మూడవ రోజు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి గారు యజ్ఞ మండపానికి విచేసి పూజారుల ఆశీర్వాదం పొందారు.



అనంతరం యజ్ఞంలో పాల్గొంటున్న భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ - “ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ధార్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు యువతలో సాంస్కృతిక విలువలను బలపరుస్తాయి,” అని పేర్కొన్నారు.

విద్యాపీఠం నిర్వహణ కమిటీ సభ్యులతో భేటీఅయి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. యజ్ఞ నిర్వహణలో పాలుపంచుకున్న సర్వరాలికులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్ను సతీష్ -స్వర్ణలత, పెరుక సత్యం,బత్తుల సుమంత్ ,హేమలత పలువురు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# గడ్డాన్ని క్లీన్ షేవ్ చేస్తున్నారా..?

## గడ్డంతో ఎన్నో లాభాలు

హెల్త్ న్యూస్ ,04 మే (క్రాంతి న్యూస్ ): కాస్తంత గడ్డం పెరిగితే చాలు.. చాలా మంది పురుషులు వెంటనే షేవ్ చేయడమో లేదా ట్రిమ్ చేయడమో చేస్తుంటారు. ఆఫీసుల్లో పనిచేసేవారు అయితే కచ్చితంగా క్లీన్ షేవ్‌తోనే ఉంటారు. ఎందుకంటే ఆఫీస్‌లో తమను చూసే వారికి కాస్త డిగ్నిఫైడ్‌గా కనిపించాలని, మాస్ లుక్‌తో కనిపించవద్దనే ఉద్దేశంతో ఉద్యోగులు చాలా వరకు క్లీన్ షేవ్ చేసుకుంటారు. అలాగే సినిమా హీరోలు సినిమాల కోసం అవసరం అయితే తప్ప సాధారణంగా క్లీన్ లుక్‌లోనే కనిపిస్తుంటారు. రాజకీయ నాయకులు కూడా గడ్డం ఎక్కువగా పెంచరు. ఎవరో ఒకరు, ఇద్దరు తప్ప. అయితే సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం గడ్డాన్ని క్లీన్‌గా షేవ్ చేయకూడదని చెబుతున్నారు. గడ్డాన్ని ఎంతో కొంత ఉంచుకుంటేనే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.

%ఖఎ% కిరణాల నుంచి రక్షణ..

గడ్డాన్ని బాగా పెంచుకునే పురుషులు లేదా క్లీన్ షేవ్ చేసేవారు కచ్చితంగా తెలుసుకోవాల్సిన విషయాలు ఇవి. గడ్డం ఉండడం వల్ల సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత (అల్ట్రా వయొలెట్) కిరణాల నుంచి సహజసిద్ధంగా రక్షణ లభిస్తుంది. ఆ కిరణాలను అడ్డుకునే సహజసిద్ధమైన అడ్డుకట్టగా గడ్డం పనిచేస్తుంది. దీంతో సూర్య కిరణాల నుంచి చర్మం సంరక్షించబడుతుంది. సూర్యుని నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాలను గడ్డం 95 శాతం వరకు అడ్డుకుంటుందని పరిశోధకులు చెబుతున్నారు. దీని వల్ల ఎండ కారణంగా చర్మం కందిపోకుండా సురక్షితంగా ఉండవచ్చు. అలాగే చర్మానికి జరిగే నష్టం నివారించబడుతుంది.

క్యాన్సర్ రాదు..

గడ్డం లేని వారితో పోలిస్తే గడ్డం ఉన్నవారిలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. గడ్డం వల్ల పురుషుల్లో చర్మ క్యాన్సర్ వచ్చే రిస్క్ చాలా వరకు తగ్గుతుందని అంటున్నారు. గడ్డం ఉండడం వల్ల గాలిలో ఉండే అనేక కాలుష్య కారకాలు, దుమ్ము, ధూళి కణాలను ముక్కు లోపలికి వెళ్లకుండా చూసుకోవచ్చు. దీంతో




గడ్డంలోనే అవి చిక్కుకుంటాయి. ఫలితాంగా ఆస్తమా, అలర్జీలు, శ్వాస సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. అయితే రోజూ గడ్డాన్ని శుభ్రంగా ఉంచుకుంటేనే ఈ ప్రయోజనం కలుగుతుంది. లేదంటే శరీరానికి వచ్చే అనారోగ్య సమస్యలను ఆపడం కష్టమవుతుంది. కనుక గడ్డాన్ని శు భ్రంగా ఉంచుకోవాల్సిందే.

ముఖం కాంతివంతంగా..

చల్లని వాతావరణంలో ఉన్నప్పుడు ముఖం చాలా త్వరగా చల్లగా మారుతుంది. కానీ గడ్డం ఉండడం వల్ల ఇన్సులేషన్‌గా పనిచేస్తుంది. అంటే ముఖానికి వేడిని అందిస్తుందన్నమాట. దీంతో ముఖం త్వరగా చల్లగా మారదు. వేడిగా ఉంటుంది. దీని వల్ల శరీరం కూడా వెచ్చగా ఉంటుంది. అలాగే క్లీన్ షేవ్ చేయడం వల్ల గడ్డం ఉన్న ప్రాంతంలో బ్యాక్టీరియా, ఫంగస్ చేరి ఇన్‌ఫెక్షన్లను కలిగిస్తాయి. అదే గడ్డం ఉంటే ఆ ప్రాంతంలో చర్మం లోకి బ్యాక్టీరియా, ఫంగస్‌లు అంత త్వరగా చేరలేవు. దీని వల్ల ఇన్‌ఫెక్షన్లకు అడ్డుకట్ట వేయవచ్చు. అయితే గడ్డాన్ని తరచూ శుభ్రంగా ఉంచుకుంటేనే ఈ ప్రయోజనం కూడా కలుగుతుంది. ఇక గడ్డం ఉన్న చోట చర్మం నుంచి సహజసిద్ధమైన నూనెలు స్రవించబడతాయి. ఇవి గడ్డంతోపాటు ముఖాన్ని తేమగా ఉంచుతాయి. దీంతో ముఖం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. చర్మం పొడిబారదు. ఇలా గడ్డాన్ని పెంచుకోవడం వల్ల పురుషులకు అనేక లాభాలు కలుగుతాయి.

# టైప్ 2 డయాబెటిస్ ఉందా..? ఇలా చేస్తే పూర్తిగా దాన్నుంచి బయట పడవచ్చు..!

హెల్త్ న్యూస్ ,04 మే (క్రాంతి న్యూస్ ): ప్రపంచ వ్యాప్తంగా ఏటా కొన్ని కోట్ల మంది కొత్తగా డయాబెటిస్ బారిన పడుతున్నారు. డయాబెటిస్‌కు ప్రపంచానికి రాజధానిగా భారత్‌ను చెబుతుంటారు. ఎందుకంటే డయాబెటిస్ వ్యాధి గ్రస్తుల సంఖ్య మన దేశంలో పెరుగుతున్నట్లు ఏ దేశంలోనూ పెరగడం లేదు. గతంలో 50 ఏళ్ల పైబడిన వారికి మాత్రమే షుగర్ వచ్చేది. కానీ ఇప్పుడు 20 ఏళ్ల వయస్సులో ఉన్నవారు కూడా డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. వంశ పారంపర్యంగా వచ్చే టైప్ 1 డయాబెటిస్‌తోపాటు జీవన విధానం అస్తవ్యస్తంగా మారడం వల్ల వచ్చే టైప్ 2 డయాబెటిస్ బాధితుల సంఖ్య కూడా మన దేశంలో విపరీతంగా పెరుగుతోంది. ఇది వైద్య నిపుణులను ఆందోళనకు గురి చేస్తోంది. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చిన వారు డాక్టర్ ఇచ్చే మందులతోపాటు పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల షుగర్ లెవల్స్ ను కంట్రోల్ చేయవచ్చు.



దాల్చిన చెక్క..

అధ్యయనాలు చెబుతున్న ప్రకారం షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దాల్చిన చెక్క ఎంతగానో పనిచేస్తుంది. దాల్చిన చెక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజూ రెండు పూటలా ఉదయం, సాయంత్రం ఒక కప్పు మోతాదులో తాగుతుండాలి. దీంతో ఇన్సులిన్‌ను శరీరం సమర్థవంతంగా గ్రహిస్తుంది. దీని వల్ల షుగర్ కంట్రోల్ అవుతుంది. దాల్చిన చెక్క నీళ్లను తాగలేకపోతే మీరు రోజూ తినే ఆహారాలపై కాస్త దాల్చిన చెక్క పొడిని చల్లి తినవచ్చు. అలాగే మెంతులు కూడా షుగర్ లెవల్స్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. రాత్రిపూట కొన్ని మెంతులను నీటిలో నానబెట్టి వాటిని మరుసటి రోజు ఉదయం పరగడుపునే తినాలి. ఇలా చేస్తున్నా కూడా డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

కలబంద..

చేదుగా ఉంటాయని చెప్పి కాకరకాయలను తినేందుకు చాలా మంది అయిష్టతను చూపిస్తుంటారు. కానీ షుగర్ ఉన్నవారు కచ్చితంగా వీటిని తినాలి. ముఖ్యంగా కాకరకాయ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపున 30 ఎంఎల్ మోతాదులో తాగుతుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్‌ను అదుపు చేసేందుకు కలబంద కూడా పనిచేస్తుంది. కలబంద రసాన్ని రోజూ పరగడుపునే సేవిస్తున్నా కూడా షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇన్సులిన్ నిరోధకతను తగ్గించి షుగర్ ను అదుపు చేయడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రాత్రి పూట నిద్రకు ముందు దీన్ని పావు టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ నీటిలో కలిపి తాగుతుండాలి. ఆయుర్వేదంలో పలు రకాల మూలికలను వాడుతున్నా కూడా షుగర్‌ను అదుపు చేయవచ్చు.

జీవన విధానం ముఖ్యం..

మేశ శృంగి (పొడపత్రి) అనే ఆకు చూర్ణాన్ని వాడుతున్నా కూడా షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. అలాగే బర్బెరిన్ అనే మూలిక కూడా పనిచేస్తుంది. అయితే డయాబెటిస్ వచ్చిన వారు ఎట్టి పరిస్థితిలోనూ మందులను మానేయకూడదు. ఈ చిట్కాలను పాటిస్తూనే షుగర్ ను క్రమంగా తగ్గించుకోవాలి. దీంతో మీ షుగర్ లెవల్స్‌ను చూసి డాక్టర్ స్వయంగా మందుల డోసు తగ్గిస్తారు. ఇలా కొంత కాలానికి మీరు డయాబెటిస్ నుంచి పూర్తిగా బయట పడవచ్చు. అలాగే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించడం, కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, వేళకు భోజనం చేయడం, ఫైబర్ ఉండే ఆహారాలను తినడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం చేస్తుండాలి. ఇవన్నీ షుగర్ ను తగ్గించి ఎక్కువ కాలం ఆరోగ్యంగా జీవించేలా చేస్తాయి.

# కిడ్నీ ఫెయిల్యూర్‌కి ముందు ఈ 5 లక్షణాలు ముఖం మీద కనిపిస్తాయట..

హెల్త్ న్యూస్ ,04 మే (క్రాంతి న్యూస్ ): ఇటీవలి సంవత్సరాలలో భారతదేశంలో కిడ్నీ రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నాయి.. శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు ఒకటి.. ఇవి ఎన్నో విధులను నిర్వహిస్తాయి.. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధి చేయడంలో ముఖ్యమైన పనిని నిర్వహిస్తాయి. ఇవి దెబ్బతిన్నప్పుడు, అది మొత్తం శరీరంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. దురదృష్టవశాత్తు, చాలా మంది మూత్రపిండ వైఫల్యం విషయంలో.. చివరి దశలో ఉన్నప్పుడు మాత్రమే వైద్యుడిని సంప్రదిస్తారు.. కిడ్నీల వైఫల్యంపై అవగాహన.. సమాచారం లేకపోవడం వల్ల, చాలా మంది ప్రారంభ లక్షణాలను విస్మరిస్తారు. అయితే, కిడ్నీ ఫెయిల్యూర్ కి ముందు ముఖం మీద 5 లక్షణాలు కనిపిస్తాయని.. వాటిని ఎప్పుడూ విస్మరించవద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూత్రపిండాల వైఫల్యం లక్షణాలు ఇవే..



ముఖం వాపు: మూత్రపిండాల వైఫల్యం ముఖం వాపునకు కారణమవుతుంది.. దీని వలన ముఖం పెద్దదిగా కనిపిస్తుంది. ఈ లక్షణాన్ని విస్మరించవద్దు, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

కళ్ళ చుట్టూ వాపు: కళ్ళ చుట్టూ వాపు తరచుగా అలసటకు సంకేతంగా భావిస్తారు. అయితే, ఇది మూత్రపిండాల దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. మూత్రపిండాలు విషాన్ని ఫిల్టర్ చేయలేనప్పుడు, ప్రోటీన్ కణాలు రక్తంలో పేరుకుపోయి, కళ్ళ చుట్టూ వాపునకు కారణమవుతాయి. కళ్ల చుట్టూ ఉబ్బి కనిపిస్తుంది.

చర్మం రంగు మారడం: చర్మం పసుపు లేదా నల్లగా మారడం మూత్రపిండాల నష్టానికి సూచిక కావచ్చు. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి..

పొడి చర్మం: మూత్రపిండాలు సరిగ్గా పనిచేయనప్పుడు, శరీరం ఎలక్ట్రోలైట్ సమతుల్యత చెదిరిపోతుంది.. ఇది నిర్జలీకరణానికి దారితీస్తుంది. దీనివల్ల చర్మం పొడిబారిపోతుంది. ఎటువంటి కారణం లేకుండా మీ చర్మం పొడిగా మారితే.. వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

దురద: మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల తరచుగా చర్మం పొడిబారి, దురదకు దారితీస్తుంది. దీర్ఘకాలిక దురదను విస్మరించవద్దు.. ఈ విషయంలో వైద్య సలహా తీసుకోండి. ఇలాంటి లక్షణాలు తరచూ కనిపిస్తే.. వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని.. ఆలస్యం చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు.



# క్రీడలు





## రబాడాపై నిషేధం.. డ్రగ్స్ తీసుకున్నట్టు వెల్లడించిన సఫారీ పేసర్



స్పోర్ట్స్ న్యూస్ ,04 మే (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్-18లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తూ ఈ టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగిన దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడా శనివారం సంచలన ప్రకటనతో క్రికెట్ అభిమానులను షాక్‌కు గురిచేశాడు. ఈ ఏడాది జనవరిలో జరిగిన ఎస్ఏ 20 (సౌతాఫ్రికా క్రికెట్ లీగ్)లో తాను నిషేధిత ఉత్ప్రేరకాన్ని వాడినందుకు గాను దక్షిణాఫ్రికా క్రికెట్ తనపై తాత్కాలిక నిషేధం విధించినట్టు వెల్లడించాడు.

ఎస్ఏ 20లో రబాడా.. ఎంఐ కేప్‌టౌన్‌కు ఆడాడు. 'వ్యక్తిగత కారణాలతో నేను స్వదేశానికి వెళ్లానని ఇదివరకే తెలిపాను. అయితే ఎస్ఏ 20లో నిషేధిత డ్రగ్‌ను వాడినందుకు గాను దక్షిణాఫ్రికా క్రికెట్ అసోసియేషన్ (ఎస్ఏసీఏ) నాపై తాత్కాలిక నిషేధం విధించింది. క్రికెట్ ఆడే అవకాశాన్ని నేను ఎల్లప్పుడూ గౌరవంగా భావిస్తా. తిరిగి నాకు ఎంతో ఇష్టమైన క్రికెట్ ఆడేందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నా' అని అతడు ఓ ప్రకటనలో వెల్లడించాడు. ఇదిలాఉండగా రబాడా వాడిన డ్రగ్ ఏంటి? అతడిపై ఎన్నిరోజులు నిషేధం ఉండనుంది? అన్నదానిపై మాత్రం రబాడా గానీ దక్షిణాఫ్రికా క్రికెట్ గానీ స్పష్టతనివ్వలేదు. సఫారీ పేసర్ తాజా ప్రకటన నేపథ్యంలో అతడు ఐపీఎల్‌లో మిగిలిన మ్యాచ్‌లతో పాటు జూన్‌లో జరుగబోయే ప్రపంచ టెస్ట్

## రీచా హాఫ్ సెంచరీ వృథా.. టీమిండియాకు షాకిచ్చిన శ్రీలంక

స్పోర్ట్స్ న్యూస్ ,04 మే (క్రాంతి న్యూస్ ): శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్ లో జోరుమీదున్న భారత మహిళల జట్టుకు పెద్ద షాక్. వరుసగా రెండు విజయాలతో టేబుల్ టాపర్‌గా ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ సేన శ్రీలంక చేతిలో ఓటమి పాలైంది. భారీ స్కోర్ల మ్యాచ్‌లో ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ నెలకొనగా లంక 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. రీచా ఘోష్(58) అర్ధ శతకానికి జెమీమా రోడ్రిగ్స్(37) మెరుపులు తోడవ్వగా భారత్ 275 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేదనలోనీలాక్షి డిసిల్వా(56), హర్షిత సమరవిక్రమ(53)లు హాఫ్ సెంచరీలతో చెలరేగి జట్టుకు అద్భుత విజయాన్ని అందించారు. మహిళల వన్డే వరల్డ్ కప్ సన్నాహకాల్లో ఉన్న భారత జట్టుకు శ్రీలంక ఝలక్ ఇచ్చింది. ముక్కోణపు వన్డే సిరీస్‌లో అజేయంగా దూసుకెళ్తున్న హర్మన్‌ప్రీత్ సేనను ఓడించింది. తొలి పోరులో కంగుతిన్న అనూహ్యంగా పుంజుకొని ఈసారి టీమిండియాకు షాకిచ్చింది. గత రెండు మ్యాచుల్లో రెచ్చిపోయి ఆడిన ఓపెనర్లు ప్రతీకా రావల్(35), స్మృతి మంధాన(18)లు మరోసారి దంచేశారు. తొలి వికెట్‌కు 50 పరుగుల భాగస్వామ్యంతో లంకపై ఒత్తిడి పెంచారు.



అయితే.. మంధాన రనౌట్‌గా వెనుదిరిగాక.. ఇనోకా రణవీర ఓవర్లో ప్రతీకా ఎల్బీగా ఔట్ అయింది. 59కే ఓపెనర్లు డగౌట్ చేరిన వేళ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(30), జెమీమా రోడ్రిగ్స్(37) లు జట్టు స్కోర్ 100 దాటించారు. వీళ్లిద్దరూ వెనుదిరిగాక రీచా ఘోష్(58) మెరుపు బ్యాటింగ్‌తో లంక బౌలర్లను హడలెత్తించింది. 5 ఫోర్లు, 3 సిక్సర్లతో బీభత్సం సృష్టించిన రీచా జట్టు స్కోర్ 233 వద్ద డగౌట్ చేరింది. ఆ తర్వాత ఆల్‌రౌండర్ దీప్తి శర్మ(24), కష్వీ గౌతమ్(17)లు ధనాధన్ ఆడడంతో ప్రత్యర్థికి భారత్ పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది.

టాపార్డర్ దంచేయగా

టీమిండియా నిర్దేశించిన 279 పరుగుల ఛేదనలో లంక ఓపెనర్లు హాసిని పెరీరా(22), విష్మీ గుణరత్నే(33)లు అదిరే ఆరంభం ఇచ్చారు. తొలి వికెట్‌కు 30 రన్స్ జోడించిన హాసిని.. దీప్తి శర్మ త్రోకు రనౌట్‌గా వెనుదిరిగింది. ఆ తర్వాత హర్షిత సమరవిక్రమ(53), కెప్టెన్ చమరి ఆటపట్టు(23) భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ స్కోర్ బోర్డును ఉరికించారు. ప్రతీకా రావల్ బౌలింగ్‌లో అరుంధతీ సూపర్ క్యాచ్‌తో హర్షిత పెవిలియన్ చేరింది. ఉన్నంతసేపు బౌండరీలతో హడలెత్తించిన ఆటపట్టును స్నేహ్ రానా ఔట్ చేసింది. అయితే.. కవిశ దిల్హరి(23) జతగా నీలాక్షి డిసిల్వా(0) మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడింది.

ఇండియా స్పిన్నర్లు, పేసర్లను కాచుకొన్న తను అర్ధ శతకంతో చెలరేగింది. దంచికొడుతున్న నీలాక్షిని నల్లపురెడ్డి చరణి ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. కానీ, టెయిలెండర్లు అనుష్క సంజీవని(23 నాటౌట్), సుగంధిక కుమారి(19 నాటౌట్)లు అజేయంగా నిలబడి జట్టుకు 3 వికెట్ల విజయాన్ని అందించారు. గత పోరులో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన లంకకు ఇది రెండో విక్టరీ.

## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి అవార్డు




స్పోర్ట్స్ న్యూస్ ,04 మే (క్రాంతి న్యూస్ ): ఫుట్‌బాల్ క్రీడను ప్రోత్సహించడంలో విశేష కృషి, సహకారం అందిస్తున్నందుకు గాను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి ప్రతిష్టాత్మక 'ఫుట్‌బాల్ ప్రోత్సాహక అవార్డు' దక్కింది. అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) వార్షిక అవార్డుల దినోత్సవంలో భాగంగా భువనేశ్వర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనిబాలా దేవీ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇది తెలంగాణ ఫుట్‌బాల్‌కు దక్కిన గౌరవమని, రాష్ట్రం లో క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి ఇది ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.

## బంగ్లాదేశ్ కెప్టెన్‌గా లిట్టన్ కుమార్ దాస్..

స్పోర్ట్స్ న్యూస్ ,04 మే (క్రాంతి న్యూస్ ): పాకిస్తాన్, యూఏఈలతో టీ20 సిరీస్‌కు 16 మంది సభ్యులతో కూడిన తమ జట్టును బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ సిరీస్‌లకు బంగ్లాదేశ్ కెప్టెన్‌గా వికెట్ కీపర్ బ్యాటర్ లిట్టన్ కుమార్ దాస్ ఎంపికయ్యాడు. టీమిండియాతో టీ20 సిరీస్ అనంతరం బంగ్లా టీ20 కెప్టెన్సీకి నజ్ముల్ హొస్సేన్ శాంటో రాజీనామా చేశాడు.



ఈ క్రమంలోనే తమ టీ20 జట్టు కెప్టెన్‌గా లిట్టన్ కుమార్ దాస్‌ను బంగ్లా క్రికెట్ బోర్డు నియమించింది. ఈ సిరీస్‌లలో లిట్టన్ దాస్ సారథిగా తనను తాను నిరూపించుకుంటే ఫుల్ టైమ్‌గా కెప్టెన్‌గా కొనసాగించే అవకాశముంది. అయితే ఈ సిరీస్‌లకు స్టార్ ఆల్‌రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్‌కు సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు.

అయితే మాజీ కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటోతో పాటు యువ ఆటగాళ్లు షమీమ్ హొస్సేన్, జాకర్ అలీ అనిక్, రిషాద్ హొస్సేన్‌లకు సెలక్టర్లు చోటిచ్చారు. బంగ్లా జట్టు తొలుత యూఏఈతో రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది.

ఈ రెండు మ్యాచ్‌లు మే 17, మే 19 తేదీలలో షార్జాలో జరగనున్నాయి. ఆ తర్వాత బంగ్లాదేశ్ ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం పాకిస్తాన్‌కు వెళ్లనుంది. ఈ సిరీస్ మే 25 నుంచి ప్రారంభం కానుంది.

## అమెరికాతో భారత్ 'సై'


స్పోర్ట్స్ న్యూస్ ,04 మే (క్రాంతి న్యూస్ ): ఈ ఏడాది భారత్, అమెరికాల మధ్య చెస్ టోర్నమెంట్ జరగనుంది. ఇరు దేశాలకు చెందిన టాప్ స్టార్ ప్లేయర్లందరూ ఈ టోర్నీలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. దీనికి సంబంధించిన 'డ్రా' తదితర వివరాలను శుక్రవారం వెల్లడించారు. అక్టోబర్ 4న అర్లింగ్టన్‌లోని ఇ%-%స్పోర్ట్స్ స్టేడియంలో చెస్ పోటీలు జరుగనున్నాయి. ఇరు దేశాల నుంచి ఐదుగురు చొప్పున ఆటగాళ్లు ఇందులో పాల్గొంటారు. క్లాసికల్ ఫార్మాట్‌లో ప్రస్తుత ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్ భారత జట్టును ముందుండి నడిపించనున్నాడు.

అమెరికన్ సూపర్ గ్రాండ్‌మాస్టర్ హికారు నకమురను గుకేశ్ 'ఢీ'కొంటాడు. గుకేశ్‌తో పాటు తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్, సాగర్ షా, కుర్రాడు ఎథన్ వాజ్‌తో పాటు భారత మహిళా ప్లేయర్, అంతర్జాతీయ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్‌లు బరిలో ఉన్నారు. మొదటి బోర్డులో గుకేశ్, నకమురా తలపడతారు. రెండో బోర్డులో అర్జున్... గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాను ఎదుర్కొంటాడు. మూడో బోర్డులో సాగర్ షా, లెవి రొజ్మన్ పోటీపడనుండగా, మిగతా పోటీల్లో దివ్యతో కారిస్సా యిప్, ఎథన్ వాజ్‌తో టానిటోలువా అద్యూమి తలపడతారు.




టోర్నీ నిబంధనల విషయానికొస్తే బోర్డులోని ఇరు ఆటగాళ్ల మధ్య ఐదు రౌండ్ల గేమ్‌లు జరుగుతాయి. పది నిమిషాల్లో గేమ్‌ను ముగించాల్సి ఉంటుంది. అప్పటికీ 'డ్రా' అయితే మరో 5 నిమిషాల ఆటను కొనసాగిస్తారు. షూటౌట్‌కు వస్తే మరో నిమిషం అదనంగా కేటాయిస్తారు. అప్పటికీ సమఉజ్జీలుగా నిలిస్తే మాత్రం విజేత తేలే వరకు పోటీ కొనసాగుతుంది.

# 'స్వాగ్' విషయంలో బాధపడలేదు.



శ్రీవిష్ణు ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ మూవీ 'చసింగిల్' ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఆయన పలు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. '#సింగిల్' విశేషాలతోపాటు తన గత చిత్రం 'స్వాగ్' రిజల్ట్ గురించి ఆయన మాట్లాడారు. 'స్వాగ్' రిజల్ట్ విషయంలో తాను ఏమీ బాధపడలేదన్నారు. మరికొంత కలెక్షన్స్ వస్తే నిర్మాత మరింత ఆనందించేవారన్నారు.

"స్వాగ్' విషయంలో నేను ఏమీ నిరాశకు గురి కాలేదు. ఎందుకంటే, ఆ సినిమా నాకెంతో గుర్తింపు, పేరు వచ్చింది. రూ.100 కోట్ల బడ్జెట్‌తో సినిమా చేసినా అంత పేరు రాదేమో. నిజం చెప్పాలంటే, నేను కలెక్షన్స్ కంటే గుర్తింపునకే ప్రాధాన్యత ఇస్తుంటా. ఓటీటీలో విడుదల తర్వాత మిగిలిన రాష్ట్రాల్లోనూ నాకెంతో పేరు లభించింది. ఇంకాస్త ఎక్కువ కలెక్షన్స్ వచ్చి ఉంటే మా నిర్మాత మరింత సంతోషించేవారు" అని శ్రీవిష్ణు తెలిపారు.

'స్వాగ్'కు ముందు వచ్చిన చిత్రాలు రెండు ఎంటర్‌టైన్‌మెంట్ జానర్‌లో ఉండటం వల్ల ప్రేక్షకులు దీనిని కూడా వినోదాత్మక చిత్రమే అనుకున్నారని ఆయన తెలిపారు. గత చిత్రాలతో పోలిస్తే ఇందులో డ్రామా ఎక్కువగా ఉంటుందనే విషయాన్ని తాము ప్రేక్షకులకు తెలియచేయలేకపోయమన్నారు.

అనంతరం ఆయన చసింగిల్ గురించి మాట్లాడారు. "సింగిల్‌కు ముందు హ్యాష్‌ట్యాగ్ పెట్టడానికి కారణం ఉంది. సినిమా చూస్తే అది తెలుస్తుంది. 'సామజవరగమన' సమయంలోనే ఈ కథ నా వద్దకు వచ్చింది. దర్శకుడు తమిళనాడుకు చెందిన వ్యక్తి. దాంతో అతను కొన్నినెలల పాటు వర్క్ చేసి ఈ స్క్రిప్ట్ సిద్ధం చేశారు. ప్రేక్షకులను అలరించాలనే ఉద్దేశంతోనే ఈ సినిమాలో కొన్ని సోషల్‌మీడియాలో వైరల్ మూమెంట్స్‌ను రీ క్రియేట్ చేశాం. ఓ సీన్ విషయంలో వివాదం నెలకొంది. ఇతరులను కించపరచాలనే ఉద్దేశం మాకు ఏమాత్రం లేదు. ఆ వివాదాన్ని సాగదీయడం మాకు ఇష్టం లేదు. అందుకే మేము వెంటనే 'కన్నప్ప' టీమ్‌కు క్షమాపణలు చెప్పాం" అని ఆయన వివరించారు. మే 9న ఈచిత్రం విడుదల కానుంది. కేతికా శర్మ, ఇవానా కథానాయికలు.

## అవనిగా త్రిష.. పోస్టర్ పంచుకున్న 'విశ్వంభర' టీమ్



చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'విశ్వంభర' . త్రిష కథానాయికగా కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ చిత్రీకరణ దశలో ఉంది. ఆదివారం త్రిష పుట్టినరోజు పురస్కరించుకొని చిత్రబృందం సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలో ఆమె పాత్రను పరిచయం చేసింది. ఇందులో ఆమె అవని పాత్రలో కనిపించనున్నారని చెప్పి.. లుక్‌ను రివీల్ చేసింది. చీరకట్టులో ఆమె మెరిసిపోతూ కనిపించారు.2006లో విడుదలైన 'స్టాలిన్' తర్వాత చిరంజీవి – త్రిష కలిసి వర్క్ చేస్తోన్న చిత్రమిది. సోషియో ఫాంటసీ కథాంశంతో రూపొందుతోంది. సినిమాలో భారీ విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని ఇప్పటికే టీమ్ వెల్లడించింది. ఓ వైపు చిత్రీకరణ చేస్తూనే మరోవైపు, డబ్బింగ్ పనులను ఆరంభించేసింది. ఈ సినిమాలో చిరంజీవి హనుమాన్ భక్తుడిగా కనిపించనున్నారు. చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా ఇది నిలవనుంది. ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.ఎం.కీరవాణి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల తొలిపాట విడుదలైంది.నాలుగు పదుల వయసులోనూ కెరీర్ పరంగా రాణిస్తున్నారు త్రిష. కోలీవుడ్‌లో ఇటీవల వరుస సినిమాల్లో ఆమె నటించారు. ఈ ఏడాదిలోనే ఆమె నటించిన మూడు చిత్రాలు విడుదలయ్యాయి. ప్రస్తుతం ఆమె 'థగ్ లైఫ్', 'సూర్య 45', 'రామ్' ప్రాజెక్ట్‌ల్లో నటిస్తున్నారు.

## బాలీవుడ్ మర్యాదలేని ప్రదేశం.. కన్నీళ్లు పెట్టుకున్న నటుడి కుమారుడు



బాలీవుడ్ దివంగత నటుడు ఇర్ఫాన్ ఖాన్ కుమారుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు బాబిల్ ఖాన్. 'ఖాలా'తో ఎంట్రీ ఇచ్చిన బాబిల్ అడపాదడపా సినిమాల్లో నటిస్తున్నాడు. తాజాగా అతడు ఇన్‌స్టా వేదికగా షేర్ చేసిన కొన్ని వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. హిందీ చిత్రపరిశ్రమలో ఉండే పరిస్థితులను అతడు ఆ వీడియోల్లో బయటపెట్టాడు. పరిశ్రమకు చెందిన అర్జున్ కపూర్, అనన్యపాండే, షనయా కపూర్ వంటి వారి తీరును ఎండగట్టాడు. బాలీవుడ్ పని చేయడానికి మంచి ప్రదేశం కాదంటూ తన ఆవేదన బయటపెట్టాడు.

"ఈరోజు మీ అందరితో ఒక విషయాన్ని పంచుకోవాలనుకుంటున్నా. ఈ పరిశ్రమలో అర్జున్, అనన్య, షనయాతోపాటు పరిశ్రమతో సంబంధం లేకుండా బయట నుంచి వచ్చిన అర్జిత్ సింగ్ వంటి వారు చాలామంది ఉన్నారు. ఈ ఇండస్ట్రీ ఎంతో అమర్యాదకరంగా ఉంటుంది. ఇప్పటివరకూ నేను చూసిన వాటిల్లో అత్యంత నకిలీ పరిశ్రమ ఇదే. ఇండస్ట్రీ బాగుండాలని కోరుకునే వారు కొంతమంది మాత్రమే ఉంటారు. నేను మీకు ఎన్నో విషయాలను తెలియజేయాలనుకుంటున్నా" అంటూ బాబిల్ కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ వీడియోను ఇన్‌స్టాలో షేర్ చేసి.. కొద్ది సేపటికే డిలీట్ చేశాడు. అంతేకాకుండా, బాలీవుడ్ గురించి మాట్లాడిన వీడియోలన్నింటినీ డిలీట్ చేసి.. తన ఖాతాను డీయాక్టివేట్ చేశాడు. అయితే, అప్పటికే బాబిల్ షేర్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. బాలీవుడ్‌లో అతడిని ఎవరో తీవ్రంగా ఇబ్బంది పెట్టారని.. అందుకే ఇంతలా బాధపడుతున్నాడని పలువురు అంటున్నారు.

నటుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు ఇర్ఫాన్ ఖాన్. 'ది వారియర్', 'పీకూ', 'ది లంచ్ బాక్స్' వంటి చిత్రాలు ఆయనకు అవార్డులు, రివార్డులు అందించాయి. 'సైనికుడు'తో ఆయన తెలుగు వారికి సుపరిచితమే. 2020లో ఆయన క్యాన్సర్‌తో మృతి చెందారు. ఆయన మరణం తర్వాత బాబిల్ నటుడిగా తెరంగేట్రం చేశాడు. ఇటీవల అతడు నటించిన 'లాగ్ అవుట్' విడుదలైంది.



## 'అనగనగా'.. ఓ కథ



కథలు చెప్పడంలో ఉన్న ఇష్టంతో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేసే వ్యాస్‌కు పాఠశాలను ప్రారంభించాలనేది ఓ కల. ఈ క్రమంలో తోడుగా ఉండాల్సిన భార్య.. తన లక్ష్యానికి వ్యతిరేకంగా ఉంటుంది. మరోవైపు వ్యాస్ కొడుకు రామ్ క్యాన్సర్ బారిన పడతాడు. మరి ఈ పరిస్థితులన్నింటిని అధిగమించి వ్యాస్ తన కలల భవిష్యత్తుకు పునాది వేశాడా? లేదా? అనేది తెలుసుకోవాలంటే 'అనగనగా' సినిమా చూడాల్సిందే. హీరో సుమంత్, కాజల్ చౌదరి, విహార్ష్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. కుటుంబ కథా నేపథ్యంలో సన్నీ సంజయ్ తెరకెక్కించారు. ఈ సినిమా ప్రముఖ ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో మే 15న విడుదల కానున్నట్లు అధికారికంగా ప్రకటించింది చిత్రబృందం. క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది. ఇందులో వ్యాస్ పాత్రలో కనిపించనున్నారు సుమంత్.

## మిమ్మల్ని ఎక్కువ ప్రేమించేది వాళ్లే!

మీరు ఎవరితో స్నేహం చేస్తారో వారితో జాగ్రత్తగా ఉండండని అంటోంది కథానాయిక రష్మిక. తెరపై తన నటనతో సినీప్రియుల్ని మెప్పించే ఈ భామ.. సామాజిక మాధ్యమాల్లోనూ ఫొటోలు పంచుకుంటూ, సలహాలిస్తూ చురుకుగానే ఉంటుంది. తాజాగా ఈమె ఇన్‌స్టా వేదికగా తల్లిదండ్రులను గౌరవించండి అంటూ ఓ పోస్ట్ పెట్టింది. "ఇది మీ కోసమే. ఈ ప్రపంచంలో ఎవరూ చెడ్డవారు కాదు కానీ.. వారు మీకు మంచి వ్యక్తి కాకపోవచ్చు. ఈ రోజు స్నేహితులుగా ఉన్న వ్యక్తులు రేపు మీ మిత్రులు కాకపోవచ్చు. లేకపోతే వారే జీవితాంతం మీకు తోడుగా ఉండవచ్చు. అది మీరు ఎంపిక చేసుకునే విధానంపై ఆధారపడి ఉంటుంది. మీ తల్లిదండ్రులను గౌరవించండి. వారు ఈ ప్రపంచంలోనే మిమ్మల్ని ఎక్కువగా ప్రేమిస్తారు. వారి మాటలను వినండి. మంచి ఎంపిక చేసుకోవడానికి వారి సహాయం తీసుకోండి. ఎప్పుడూ తల్లిదండ్రులను తేలికగా తీసుకోవద్దు" అని ఆ పోస్ట్‌లో రాసుకొచ్చింది. సినిమాల విషయానికొస్తే... ప్రస్తుతం రష్మిక జాబితాలో 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'థామా' తదితర చిత్రాలున్నాయి.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com